Regd No. N 45 / M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు ౧ రూపాయి మే శేజు.
గోలకొండ పత్రిక
త్రూప్‌బజారు, హైద్రాబాదు-దక్కన్.

గోలకొండపత్రిక

103420

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద
నిజాంరాష్ట్ర
పరిపాలనము
గోలకొండ బుక్ డిపో
త్రూప్‌బజారు, హైద్రాబాదు

సంపుటము ౧౩ | హైద్రాబాదు-దక్కన్ | శా.శ.౧౮౬౦ బహుధాన్య నామసంవత్సర వైశాఖ శు॥౨ (౨౮ ఖుర్దాద్ ౧౩౪౭ ఫ.) సోమవారము | సంచిక ౧౦౦

మైసూరుద్యమానికి మహాత్ముని నాయకత్వము

జిల్లాబోర్డు అధ్యక్షునికి శ్రీముఖము

స్థానిక దేశాభాషా పత్రికలు ఆపివేయబడుట

సంస్థానము నందంతట నిషేధాజ్ఞలు: అరెస్టులు

(గోలకొండ ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, ఏప్రిల్ ౩౦

బెంగుళూరు జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ హెచ్. ఆర్. గుర్వారెడ్డిగారికి మైసూరు ప్రభుత్వము వారు ప్రభుత్వమునకు వ్యతిరేకముగా జరుగుచున్న రాజకీయాందోళనమునందు పాల్గొనుచున్నటుల తెలియుటచే జిల్లాబోర్డు శాసన ... ప్రకారము పదవినుండి తొలగింపగూడదని నోటీసుయిచ్చినటుల గెలదు

జిల్లాబోర్డు సమావేశము

జిల్లాసంఘాధ్యక్షులగు శ్రీ హెచ్. ఆర్. గుర్వారెడ్డిగారి అధిపత్యమున జిల్లాసంఘ సమావేశము జరిగినది. విదురశ్వాతమందలి పోలీసు కాల్పులు, పత్రికల ప్రచురణనిషేధము, పూర్వపు అధ్యక్షులగు శ్రీ వి. వేంకటప్పగారి నిర్బంధము గురించి నిరసించుచు శోకప్రోజనరకు సమావేశము వాయిదా వేయబడినది

ప్రభుత్వము వారు రహస్యవిషయముగా అధ్యక్షులకు పంపిన శ్రీముఖమును సభ్యులకెరింగించుచు "ప్రభుత్వము వారు నన్ను తొలగించుటకు నిశ్చయించిన దానియందలి న్యాయము విశదపరచవలసియుండును"ని నుడివిరి

కొందరుసభ్యులు రాజీనామా నొసగనున్నటుల తెలియుచున్నది.

స్థానిక పత్రికలు

మైసూరు ప్రభుత్వము వారు "తేనాడు," "విశ్వకర్ణాటక", "నవజీవన"యను పత్రికా ప్రచురణముల నిషేధించిరి

నిన్న ఉదయము ౧౨ వాలంటీరులు నగరము నందు పతాకములతో వెడలుటచే అరెస్టు చేయబడిరి

శ్రీ కె పి.రామణ్ణ, రామణ్ణగారలు శ్రీనివాసపురమునందు అరెస్టు చేయబడిరి

ఇదివరకు అరెస్టుచేయబడిన శ్రీ కె హనుమంతయ్య, జి ఎ.జప్పగారు విడుదలచేయబడిరి నిన్న సాయంకాలము రెగంటలవరకు రర రు అరెస్టు చేయబడిరి

నిషేధములు

శ్రీ టి రామాచారి, సంపంగి రామయ్య టి. యస్ ఎరమ్మ-వార్ వెంకటరామయ్య, ఫుట్టుస్వామి గార్లపై పోలీసు ఆక్టు ౧౪౪ సెక్షను ప్రకారము ౧౨ రోజులవరకెట్టి యుపన్యాసము లొసగగూడదని (పోలీసు కమీషనర్) టుగారు నిషేధాజ్ఞల ప్రసాదించిరి

అంకోలవగరమునందు అక్కూల్ రెడ్డిగారిపై యట్టి నిషేధాజ్ఞ ప్రయోగింపబడినది.

విచారణసంఘ నియామకము

కార్యకారిణీ సంఘంవారి నిర్ణయము

(గోలకొండ ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, మేం

నిన్న సాయంకాలము మైసూరుస్టేటు కాంగ్రెసు సంఘ కార్యకారిణీ సంఘ సమావేశము జరిగినది

నగరమందంతట శాంతి యేర్పడియున్నది.

గ్రామములందు మాత్రము నిషేధాజ్ఞలనుల్లంఘించిరను నేరముపై పోలీసువారు అనేకుల అరెస్టు చేయుచున్నటుల వార్తలు చేరుచున్నవి జాతీయపతాక ప్రతిష్ఠాపన నుద్దేశించినందున ౯ ఎద సిద్దల్ ఘట్టమందరెస్టు చేయబడిరి-

ప్రభుత్వము వారు స్థానిక పత్రికల ప్రచురణ మాపివేయుట. జిల్లాబోర్డు అధ్యక్షులు రాజకీయములలో పాల్గొనుచున్నారను నేరముపై పదవులనుండి తొలగించుటకు శ్రీముఖముల నంపుట విషయములగురించి తమ నిరసనము విశదపరచుచు కాల్పుల విచారింపుటకు శ్రీ లక్ష్మీనారాయణరావు అడ్వొకేటుగారి అధ్యక్షతతో ౫గురు సభ్యులుగల యొకవిచారణసంఘ మేర్పరచిరి.

కాంగ్రెసు కార్యాలయము సోదా

గోరీబిదనూరు యందలి తాలూకా కాంగ్రెసుసంఘమును పోలీసువారు విదురశ్వాతం కాల్పుల సందర్భమున సోదాచూచి కొన్ని కాగితములు వశపరచుకొనిరి.

మైసూరు కాంగ్రెసుప్రజలకు మహాత్ముని ధీరవిశ్వాసము

ప్రజాప్రతినిధులద్వారా దివ్యసందేశ మంద జేయుట

సంపూర్ణ దౌర్జన్యరాహిత్యమార్గమే ముక్తిసాధనము

[గోలకొండ ప్రత్యేక విలేఖరి) బెంగుళూరు ఏప్రిలు ౩౦

"ఉద్యమమును దౌర్జన్యరాహిత్యముగా నుంచుటకు తీవ్రముగా ప్రయత్నింపుడు. దేశమునందేభాగమందైన నుండనిండు అవసరమున్న సంస్థానమందలి యీయుద్యమమును నేనుస్వయముగా నడిపించుటకు సంసిద్ధుడను."

--డా. హెచ్ చంద్రశేఖరయ్య, టి రామచంద్ర గారలతో నుడివిరి.

ఈమధ్య ప్రతినిధులు సంస్థానమందేర్పడిన పరిస్థితులవిషయమై, పతాక సత్యాగ్రహము గురించి సలహాలబడయుటకు మహాత్ముని సందర్శించిరి మహాత్ముడు ప్రభుత్వమునకు, ప్రజలకు పతాకసమస్యపై కలిగిన విభేదముల పరిష్కరించుటకొక లేఖ మైసూరు కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిరి అనగా ప్రజలకు ప్రభుత్వముపై విశ్వాసమున్నదని ఋజువుపరచుటకు జాతీయపతాకముతో సంస్థానపతాకము ప్రతిష్ఠించుటకు ఆలేఖయందు సూచించిరి

ప్రస్తుతపరిస్థితులలో, జయచామ రాజేంద్ర ఒడెయారు (రాకుమారుడు) గారి వివాహమేతెంచున్నందున కాంగ్రెసు వారు ప్రభుత్వముతో సగౌరవముగా సఖ్యత కుదిరించుకొనుట భావ్యమని సూచించిరి

ఈలేఖగైకొని ప్రతినిధులు సర్దారు వల్లభాయిపటేలు గారిని సందర్శించుటకు బొంబాయి వెళ్లిరి ఈసందర్భములో విదురశ్వాతము నందు జరిగిన ఘోరకృత్యములు బొంబాయికి చేరుటచే నూతనపరిస్థితుల కనుగుణ్యముగా సలహాగాంచుటకు సర్దారు వీరును మహాత్ముని వద్దకంపిరి

పునర్దర్శనము

మహాత్ముడు ఘోరవార్తల విని కంపించెను వీరు పునర్దర్శనమొసర్చ మహాత్ముడు మొదలు వ్రాసి పంపిన లేఖను రద్దుపరచి కొవలసిన లేఖను వెంట తీసుకవెళ్లవచ్చునని తెలిపిరి.

"యాత్రికుల, భక్తుల మరణములు విలువలేనివి మైసూరుప్రజలు సంపూర్ణమగు దౌర్జన్యరాహిత్యమైన సంచలనము నడుపుటత్యవసరము. నేనిప్రాంతమందున్న మైసూరు యుద్యమము నకు, అవసరమైతేంచిన, స్వయముగా నడుపుటకు సంసిద్ధుడ"నని మహాత్ముడు శ్రీ నూపాలు చంద్రశేఖరశెట్టిగారితో నుడివిరి

మహాత్ముని ఆదేశానుసారము విదురశ్వాతవివరములు స్వయముగా సేకరించుటకు శ్రీ ధూపాలంగారు ఆగ్రామమున కేగుచున్నారు.

ఈ కాల్పులవివరములు తెలుపుటకు మహాత్ముడు ప్రధానామాత్యులకు లేఖవ్రాసిరి.

బెంగుళూరులో పొగరుబోతుతనము

బెంగుళూరు ఏప్రిలు ౨౯

నిన్న ఉదయము పోలీసువారనేకుల అరెస్టు చేసిరి సాయంకాలమువరకు పరిస్థితులనుకూలముగానుండినటుల గోచరించెను కాంగ్రెసువారు జరుపనున్న బహిరంగసభ నిషేధింపబడినది ముఖ్యస్థలములందు రిజర్వుపోలీసు యుంచబడెను

గాంధీనగరమునందు సుమారు ౧౦౦౦౦ జనసమూహము కవబడెను వర్తకులను కొట్లుల మూయుటకు ప్రబంధించిరి

అల్లరిపిల్లలనేకులు మెజస్టిక్, సాగరు, సెలెక్టు ... సినిమాగృహముల ... చేయుటకు గొబ్బు ... రాళ్లు రువ్వ మొదలిడిరి కాని వెంటనే పోలీసువారాప్రజలను నకుచేర యొట్టిఅల్లరుల కాకుండ ప్రయత్నించిరి.

స్వాతంత్ర్య సంపాదన రహస్యము

దౌర్జన్యరహితమగు ప్రజల ప్రవర్తనముతో ప్రాణత్యాగ మత్యవసరము

శాంతి సుస్థాపనకు బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడవలయును

మైసూరు ఘోర కృత్యములపై మహాత్ముని అభిప్రాయము

... మిర్జాయిస్మాయిల్‌గారి స్నేహగౌరవము నాకు సంపూర్ణముగా గలదు వారు మైసూరు పరిపాలనమునందనేక సౌకర్యములు కలిగింప నిశ్చయించిరి వారుమిత్రుల, ఆప్తులసలహాల అంగీకరించుటకు సంసిద్ధులని నాకుపూర్తిగా గోచరించినది మైసూరులోజరిగిన దురంతము వారలవిపరీతముగా బాధించినదని నాకు తెలియును సంస్థాన ప్రభుత్వము వారి ప్రకటనగాంచితిని కాని విన్నత్రుప్తిపరచలేదు. నేనొసగదలచిన సలహా ఘోర వివరముల యవసర మంతగాలేదు తిరుగు మార్గము విశదపరచుటకు నావద్ద ప్రజా ప్రతినిధులేగాక రాయబారవర్గముల, ఈ-తీవార్తలు, లేఖలు అందుచున్నవి యీవిషయమున నాఅభిప్రాయ, పరిష్కార ముల్లఘించువారెందరు గలరో మాడవలసి యున్నది ఈ విషమస్థితియందు కేవలము తంతివార్తల లేఖలపై సంతృప్తిగాంచుట గొప్పపొరబాటు. అందువిషయములు మాత్రము పూర్తిగా గోచరించుచున్నవి ఆయుధములైన జనసమూహముపై తుపాకుల ప్రేల్చుటవలన అనేకులు మరణించిరి ఎందరో గాయపడిరి. ప్రజలు స్వయముగా కొంతవరకు దుర్దేశులైయుండిరని అంగీకరించినను జనసామాన్యము వలన నాకందజేయబడినవార్త లిది సంపూర్ణముగా అసత్యమని విశదపరచుచున్నది తుపాకులు కాల్చుట సక్రమపద్ధతియని యెన్నటికి అంగీకరింపవీలులేదు. ఏశాస్త్రరుజువును యిది నిర్వచింపబడలేదు ఇదికేవలము అభీష్టముపై ఆధారపడియుండును. అభీష్టము మారుచుండును ప్రభుత్వము వారు మాత్రము విచారణవలన సంతృప్తిబడయనుండుటకు నే సలహా నొసగుచున్నాను అది యెంత నిష్పాక్షికమైనను సంస్థానమునందు సాగుచున్న జాతీయపతాక సమస్య మాచిన్నాముల విశదపరచుచున్నదని గాంధిమహాత్ముడు మైసూరుకాల్పుల విషయమై తమ సదభిప్రాయము వెల్లడించుచున్నారు.

"మైసూరుసంస్థాన ప్రజలలో యింత జాగ్రదావస యేర్పడినటుల నాకింతవరకు తెలియకుండెనని యొప్పుకొని తీరవలయును ఇది నాకేగాక ఆశ్రితులకు సహితము సంతోషప్రదవిషయము. కాబట్టి మహారాజా గారు, సర్ మిర్జాయిస్మాయిల్ గారు వెంటనే పరిపాలనమునందు నిశంకతవిధాన మంతమొందించి ప్రజాప్రతినిధుల బాధ్యత వృద్ధిచేయుట భావ్యమని నా సలహా మైసూరునందు శాంతి సంస్థాపింపబడిన బాధ్యతను వృద్ధిచేయవలయును సంస్థానములు వెనుకంజ వేసియుండుటచే బాధ్యతాయుతము క్రమముగా పెరిగినదని చెప్పబడుచున్నది దీనిని నేను అంగీకరింపజాలను ఇతర సంస్థానముల నిర్వచనము సుమ్మాటికికాజాలదు, సంస్థానములకుగల ప్రకృతి సౌకర్యములవలన బ్రిటిషుభారత ప్రాంతముకన్న అభివృద్ధి ఒనసియుండుట యత్యవసరము"ని వివరించిరి.

... ప్రాయకులు గ్రహించవలయును. మరణించినవారి, గాయపడినవారి వారసులకు సహాయము కలిగించుటకు నిరు విచారణ మొనర్పవలయును. ఒకవేళ నేనే మైసూరునివాసినైయుండిన స్వత పరిహారమునకు పట్టుబట్టకుండెడివాడను. ఈత్యాగమువలన స్వాతంత్ర్యసంపాదనకు కృషిసలిపియుండెడివాడను దౌర్జన్యరాహిత్య మార్గమే ముక్తిసాధనమునది మనిషులందువల యును ప్రాణనష్టములందు భావవాము కొఱకు స్వాతంత్ర సంపాదన కీమాత్రపు వెల యొసగుటత్యవసరము"ని సుశ్లేషించిరి.

హైందవ ధర్మవీరులు

(అచ్చులో ఉన్నది)

ఇందు భారతీయవీరుల చరిత్రములు సచిత్రముగా, విపులముగా వర్ణించబడినవి.

గ్రంధకర్త —సురవరము ప్రతాపరెడ్డి

ప్రకాశకుడు —వి. ఆళ్వారుస్వామి

గోలకొండపత్రిక విడిప్రతుల విక్రయ కేంద్రములు

హైద్రాబాద

1. గణపతిభవన్, ఆబిదురోడు.
2. గులాందస్తగీర్ బుక్సెల్లర్స్, విక్టోరియాహోటల్.
3. భారతి వస్తుభాండార్, సుల్తాన్‌బజార్, చావుడి.
4. ఆంధ్రశ్రీకంపెని, రాంకోటి.
5. కే.వి. వీరేశంగారు సుల్తాన్‌బజారు
6. కర్నాటక న్యూస్ ఏజన్సీ ఇసామియాబజారు
7. చందానారాయణశెట్టి, బుక్ సెలరు, చార్‌కమాన్.

సికింద్రాబాద

1. ౩ సర్విసెస్, న్యూస్ యేజెంటు, 108 జేమ్సుస్ట్రీటు. —సీఫ్ ఏజంటు.
2. శ్రీరామా బుక్ డిపో మార్కెటుస్ట్రీటు.

152

రైల్లె రాకపోకలు

H. E. H. ది నైజామ్స్ స్టేటు రైల్వే
(పెద్దలైను)

చేరుట

	సికింద్రాబాదు, (బి.జి.) గం.ని.	హైద్రాబాదు, గం.ని.
నం. 11 ఖాజీపేట-హైద్రాబాద బి.జి. ప్యాసింజరు	6-23 (బి)	7-03
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	8-27	7-54
నం. 1 బెజవాడ హైద్రాబాద ప్యాసింజరు	13-13 (ఎ)	13-46
నం. 10 పల్లి విజయనాథ్-సికింద్రాబాద ప్యాసింజరు	20-30	19-53
నం. 8 హైద్రాబాద-బెజవాడ ప్యాసింజరు	14 47	14-30
నం. 101 భువనగిరి హైద్రాబాద షటిల్	8-30	9-00

వెళ్లుట

నం. 9 సికింద్రాబాద-పల్లి విజయనాథ్ ప్యాసింజరు	7-21	7-57
నం 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	8-57	8--10
నం. 12 హైద్రాబాద బి.జి-ఖాజీపేట ప్యాసింజరు	19-50 (బి)	19-0
నం. 1 సికింద్రాబాద-వాడీ ప్యాసింజరు	17-10 (బి)	17-46
నం. 7 బెజవాడ-హైద్రాబాద ప్యాసింజరు	19-58	20-36
నం. 102 హైద్రాబాద భువనగిరి షటిల్	17-45	17-04

(చిన్న లైను)

చేరుట

	సికింద్రాబాదు, (ఎ.జి.) గం.ని.	హైద్రాబాదు, గం.ని.
నం. 31 మన్మాడ్-హైద్రాబాద యం.జి. ప్యాసింజరు	6-56	7-40
నం. 35 ద్రోణాచలం-సికింద్రాబాద-ప్యాసింజరు	19-12	18-44
నం. 33 మన్మాడ్-హై		
నం. 27 ద్రోణాచలం సికింద్రాబాదు ప్యాసింజరు	6-0	5-29
నం. 37 మహబూబునగర్ హైద్రాబాద ప్యాసింజరు	10-58	10-36
నం. 29 నిజామాబాద హైద్రాబాద ప్యాసింజరు	9 38	10-08


వెళ్లుట

నం. 34 హైద్రాబాద ఎం.జి. మన్మాడ్ ప్యాసింజరు	7-33	6-50
నం. 36 సికింద్రాబాద-ద్రోణాచలం ప్యాసింజరు	7-6	7-28
నం. 32 హైద్రాబాద-యం.జి. మన్మాడ్ ప్యాసింజరు	20-0	19-15
నం. 28 సికింద్రాబాదు ద్రోణాచలం ప్యాసింజరు	21-25	21-45
నం. 38 హైద్రాబాద మహబూబునగర్ ప్యాసింజరు	17-35	17-58
నం. 30 హైద్రాబాద నిజామాబాద ప్యాసింజరు	17 18	16-45

నోటు:—

(ఎ) హైద్రాబాద బి.జి. చేరిన పిదప సికింద్రాబాద వెళ్లును. తిరిగి సికింద్రాబాద నుండి 17-20 గంటలకు వాడీకి బయలుదేరును.

(బి) ఈబండ్లు ఖాజీపేటలో ఢిల్లీ,మద్రాసు మధ్యనడుచు, వెల్లు గ్రాండుట్రంక్ యెక్స్ప్రెస్ బండ్లలో, వార్తా బెజవాడమధ్యగల మెయిల్ బండ్లతో కలుపును.



తెనుగు రక్తం


భాస్కరభట్ల కృష్ణారావు

నాన్నా విశ్వం!

బహుకాలంనించీ నీక్షేమ సమాచారం తెలియకపోవడంవల్ల మనసు చాలా వ్యాకులంగావుంది. దాదాపు రెండునెల్లనించీ నీవు ఉత్తరం వ్రాయడమే మానేశావు. కారణమేమైవుంటుందా అని పరిపరివిధాల ఆలోచించినా ఏమీ పాలుపోవడం లేదు. మామీదేమైనా కోపమొచ్చిందా! కోపం రాకపోతే ఉత్తరం వ్రాయడమెందుకు మానేస్తావు? తప్పకుండా మామీద కోపమే వొచ్చివుంటుంది—

నాన్నా-మనిషి-అయిన ప్రతివాడికల్లా పొరపాటు జరుగుతూ నేవుంటుంది. జీవితపు అంచుల్లో నివసిస్తోవున్న మాలాంటివాళ్ళకి వృద్ధాప్యంతోసహా వివక్షణాశక్తి మందగించడంవల్ల ప్రబుకంటా అవకతవకల మయమవడం అతి సహజం—తత్ఫలితంగా, తలవని తలంపుగా మావల్ల యేదైనా గొప్పపొరపాటు జరిగినా జరిగివుండవొచ్చు—అంతమాత్రానికే నీవు ఉత్తరం వ్రాయకపోవడం సమంజసం కాదని నా దృఢవిశ్వాసం. నీవు ఉన్నతవిద్యని అభ్యసించినవాడివి. సర్వమూ తెలిసినవాడివి. నీకి విషయంలో ఎక్కువగా వ్రాయడం భావ్యంకా...

...



ప్రజల కోరికలు నిరంకుశాధికారులకు బధిర శంఖారావములు

ప్రభువుగారి వినోదములకు లభించు ధనము ప్రజల ఉన్నతవిద్యకు లేదు

వినోదములకు ధనముచాలక ఋణముచేయుట సామాన్యము

ఖాన్గీ సభలపైని పేధములు

ప్రజల ఓర్పుకు విషమ పరీక్ష

ఎస్. ఎం. జహీదు

సుమారు పది,ఇరువదివేండ్లకుపూర్వము భోపాలుసంస్థానము ప్రాచ్య సాహిత్య పాండిత్యపోషణకు భారతదేశమంతటను ప్రసిద్ధివహించి యుండినపుడు, ఆసంస్థానమునకు కొంచెముప్రతిష్ఠ యుండెడిది. కాని నేడిందుకు తల్లక్రిందుగా పరిస్థితులుండుట ఎంతయో విచారకరము.

మధ్యహిందూస్థానమందలి ఈరమణీయదేశము నేడు అవిద్యకును అజ్ఞానమునకును మాత్రమేగాక దుఃఖములకును కష్టములకును విహారస్థలమైనది. ప్రజాధీనముగాక రాజాధీనమగు పరిపాలనయందు రాజ్యములలో రాజుల అభిలాషలు, ప్రకృతులును ఆక్రమించని ప్రజా జీవితరంగమేదిగాని లేదని అందరెరింగినదే.

కనుకనే భూపాలు నవాబుగారి పోలో, "షికారు" మున్నగునట్టి వినోదవిహారములచే వారి సంస్థానమందలి సాహితీ జలాశయములన్నియు ఎండిపోయినవి

బొంబాయి కలకత్తాలకుపోయి వినోదించుటకును, పలుమారులు యూరపులోని రమణీయ ప్రకృతిశోభలమధ్య యానందించుటకును ధనము అధికముగా వ్యయము చేయబడుచుండును [illegible]

[illegible]

వంటులను "అజద్ సింగు", లు "బహాదూర్ సింగులు" అను మారుపేరుతో వ్రాసిన లేఖలు వచ్చెను, ఆలేఖలలో ఏదో కొంతడబ్బును చెప్పి దానిని ఒక నిర్దిష్టప్రదేశములలో నుంచవలెనని [illegible]

[illegible]

సంస్థానమే అపవిత్రకార్యము చేయుట

[illegible]

వాగ్బంధనము

భోపాలులో రాజకీయసభగాని, సాంఘిక సభగాని, మతసంబంధమైన సభగాని జరుపుకొనవీలులేదు అట్టిసభను వేనిని గాని జరుపుకొనుటకుముందు మేజస్ట్రేటునుండి వ్రాతమూలమున అనుమతి పొందవలెను. ఆచరణలో అట్టి అనుమతి రాజకీయసభలకు దొరకనే దొరకదు. ఈ విశేషము మసీదులకు, మందిరములకుకూడ వర్తించును మసీదులో నైనచో "ప్రభుత్వము వారి ఖాజీ" గారియొక్కయు, మందిరములోనైనచో "ప్రభుత్వము వారి ధర్మశాస్త్రిగారి" యొక్కయు అనుమతిని ముందుగా పొందవలసి యుండును. ఈ యిరువురు అధికారులును ప్రభుత్వపు కోశమునుండి జీతముపొందువారలే- స్పష్టముగా సంస్థానములో రాజకీయ స్థితినిగూర్చి చర్చించుటకై జరుపబడు బానిసభలుకూడ అసభలకు ఎంతకొద్దిమంది స్త్రీపురుషులు వచ్చినను ఆక్షేపణీయములే.

పత్రికల స్వాతంత్ర్యము వణచుటకే సంస్థానములో పత్రికా శాసనమున్నది. ఈ శాసనమువల్ల కలిగిన నష్టమును పోయినమూడేండ్లలో ఇక్కడి ఈ పత్రికలనుండి పెద్దపెద్ద మొత్తములు నగాదతులుగ కోరబడి, ఈదెబ్బను తట్టుకొనలేక ఆ పత్రికలన్నియు [illegible]

[illegible]

ది దీనిక్రింద పోయిన మూడేండ్లలో ఒక [illegible]

[illegible] పోయిన మూడేండ్లలో ప్రజల ఉద్యమములు వణచివేయుటకై ప్రభుత్వమువారు అనేక సమయములలో అపసర శాసనములను (ఆర్డినెన్సులను) అమలు చేసి యున్నారు

ముందుగతియేమి

ఈ ఉపద్రవకర స్థితిని బాగుచేయుటకై సంస్థానప్రజలు ఇటీవల సంస్థానములను గురించి కాంగ్రెసు ఆమోదించిన తీర్మానమును ననుసరించి, కాంగ్రెసుతో సంబంధములేని ఒక స్వతంత్ర సంఘము నేర్పరచుకొనినారు, దానిపేరు భోపాల్ సంస్థాన ప్రజా సంఘము. దాని ఉద్దేశ్యము సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ సంపాదన. ఆ ప్రభుత్వములో శాసన సభయు, మంత్రి మండలియు ప్రజలచే స్వయముగా ఎన్నుకొనబడిన ప్రతినిధులచే ఏర్పడినదిగ నుండవలెను

ఈ ఆశయమును అభిమానించు ప్రజల సంఖ్య రోజురోజుకు వృద్ధి యగుచున్నది రోజురోజుకు ఈ ఆశయము [illegible] శక్తిని పొందుచున్నది అందుచే నిరంకుశులగు సంస్థానాధికారులకు భయము హెచ్చుచున్నది అందుచే వారలు తమశక్తికొలది ఈ ఆశయమునకు సాంఘికద్వేషపురంగు వేయజూచుచున్నారు సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించినచో, హిందువులసంఖ్య అధికముగ నుండుటచే ముసల్మానుల గొప్పస్థితి పోగలదనియు, అధికారస్థానముల నన్నింటిని హిందువులు ఆక్రమించుకొనగలరనియు, ముసల్మానులకు [illegible]

[illegible]

విశేషము, దూరదృష్టి, ధైర్యములుగాని, ప్రస్తుత విధానమును మార్పుకొనవలెనైన, ప్రజల అభివృద్ధిప్రయత్నముతో ప్రభుత్వమునకు సంఘర్షణ కలుగదు, ప్రభుత్వ మెట్లు ప్రవర్తించునో మాతముగాక?

ప్రభుత్వమువారి విచారణ సంఘము

(గోలకొండ విలేఖరి)

బెంగుళూరు ఏప్రిల్ ౩౦

మైసూరు ప్రభుత్వమువారు మదరాసునగర మండలి సర్. ఎం. వేంకటసుబ్బారావు, టి. ఆర్. వేంకటరామశాస్త్రి గారలు విదురస్వాత మండలి పోలీసు కాల్పుల విచారించుటకు నియమించినట్లు తెలియుచున్నది.

ఆరెస్టులు శిక్షలు

(గోలకొండ ప్రత్యేకవిలేఖరి)

బెంగళూరు, మే ౧

సంస్థానమునందు రాజకీయ సంచలన మేర్పడుటగాంచి కొందరు మండగియులు నగరమునందు అల్లరులు జరుపుటచే కాంగ్రెసు నాయకులా ప్రదర్శ చేయజాలకుండిరి.

శాసనోల్లంఘన మొనరించదలచిన కాంగ్రెసు వాలంటీరులు జాతీయపతాకములు చేతఁబరించి పోలీసు కెరింగించుచుండగా—వెంటనే ఆరెస్టు చేయబడుచున్నారు.

నిన్న సాయంకాలమువరకు మొత్తము ౬౦ మంది ఆరెస్టు చేయబడిరి.

౧౨మంది ఆల్లరికస్థ్రాల్లు ఆరెస్టు చేయబడిరి కోలారునందు ఆరెస్టుచేయబడిన శ్రీ పట్టాభిరామయ్య, రామప్పగార్లు విచారణార్థము రెండవ మేజిస్ట్రేటుగారివద్దకు తీసుకరాగా విచారణాధికారము లేనందున మేజిస్ట్రేటుగారు విడుదల చేసిరి.

మదరాసు ప్రధాని ఇంట దూరినవానికి ఒక ఏడు బండ కష్టము శిక్ష

నెలకు ౨౫౦ ల జీతము నేరస్థునికి సంతృప్తి నొసగలేదు.

తీర్పులో మేజిస్ట్రేటుగారి రిమార్కులు

మదరాసు ఏప్రిలు ౨౭

టి. యస్. సచ్చిదానందం అను క్రొత్తగా విడుదలచేయబడిన అండమాను ఖైదీ ఏప్రిలు ౫వ తేదివాడు మాంబళములో మదరాసు ప్రధాని ఇంటిలోకిని, ఏప్రిలు ౭ వ తేదివాడు మదరాసు సెక్రటేరియటుఆఫీసులో మదరాసు ప్రధాని గదిలోకిని అక్రమముగ ప్రవేశించెనను నేరము ఋజువైనదని తీర్పుచెప్పుచు మదరాసు రాజధాని ప్రధానమేజిస్ట్రేటు, నిందితునికి ఒక ఏడు బండకష్టము చేయుచు కారాగారనిర్బంధవాసము ననుభవించవలెనని ఆజ్ఞాపించిరి. రెండు నేరములకును వెరియొకనెలల కాలము శిక్ష విధించబడెను. తీర్పుచెప్పుచు, మేజిస్ట్రేటుగారు "ఈ నేరస్థుని తత్వమువంటి తత్వముగలవారలను ఇంగ్లాండునందు అక్రమముగా ప్రవేశింపనిచ్చుచు, నిరాహారదీక్ష బెదరింపుల చేయనిచ్చునో, జీవితము దుస్సహము కాగలదు" అని చెప్పిరి ఈ నేరస్థుడు చాల క్రూరములైన నేరములను చేసెనని మదరాసు హైకోర్టుజడ్జిల్లు న్యాయాధిపతులు అంగీకరించి అతనికి దానికి కొన్నియేండ్లు, ఇట్లు మొత్తము ౭ ఏండ్లకైదు విధించిరనియు, ౩ఏండ్లు అండమానులలో శిక్ష ననుభవించిన తర్వాత మదరాసు ప్రభుత్వమువారు అతనిని విడుదలచేసిరనియు మేజిస్ట్రేటు చెప్పెను.

భారతదేశమునకు అండమానుల నుండి తిరిగి వచ్చి, అతడు ఉద్యోగమునకై ప్రధానివద్దకుపోయి ప్రార్థించెను ప్రధాని శిఫారసుచేయుగా అతనిని నెలకు రూ౫౦ల జీతముపై ఒక మదరాసులోని ఒక పత్రిక కార్యాలయములో నియోగించిరి కాని అతడా ఉద్యోగము వదలుకొని తిరిగి ప్రధానివద్దకుపోయి ఉద్యోగ మడుగగా, ప్రధానిగారు అతనికి నెలకు ౨౫౦ల జీతముపై ఇంకొక ఉద్యోగము నిప్పించిరి. ఈసారి నెలకు ౨౫౦ రూపాయల జీతము దొరకెను దీనినికూడ సచ్చిదానందము వదలిపెట్టెనట.

తాను కేవల మొకద్వాసీగనుండినరోజుల నీతడుమరచెను అండమానులకు పోయి అతడు దేశక్షేమమునకై గొప్పయుద్యమములజేసిన దేశభక్తుడు యోధుడాయెను అతనికి చిన్న ఉద్యోగములను నిచ్చుటలేదు అతనికి నెలకు రూ ౧౦౦ ల వంతున రాజకీయనాయకుల కిచ్చినట్లు పెన్షను నిచ్చిననేగాని అతడు సంతృప్తి నొహించునట్లు లేదు.

నేరస్థుడు మరల అట్టితప్పు చేయనని మాట ఇచ్చుచు దాక్షిణ్యము చూపించుటకు సిద్ధముగ నున్నానని మేజిస్ట్రేటు చెప్పెను కాని అతనిని వదలిపెట్టుకో, అతడు ఇదివరకు మాదిరిగానే ప్రధానివద్దకు పోగలడని.

ప్రధాన మంత్రిగారు కానిచ్చిన విజ్ఞప్తి గతి ఏమైనదని సచ్చిదానందం అడుగగా మేజిస్ట్రేటు అదితనకు తెలియదనియు, ప్రధాన మంత్రిగారినే అడిగినగాని తెలియదనియు చెప్పెను.

శిక్షితుడు మేజిస్ట్రేటు పిలవు గెలొవి కోర్టు గదినుండి ఇవతలకు కానిస్టేబిలులచే తీసికొనిపోవునపుడు వైష్ణవిడు చేయుకేకలువేసెను

గోలకొండపత్రిక

బహుధాన్య నామ సం॥ర వైశాఖ శు॥ ౩

సోమవారము

మైసూరులో చౌక ప్రాణములు

మైసూరు సంస్థానమందు కోలారు జిల్లాలోని విదురాశ్వత్థగ్రామమున పోలీసులు గావించిన కాల్పుల ఘోరములు నాగరిక ప్రపంచమునంతటిని దిగ్భ్రమ చెందజేసినవి. ఇటీవల మైసూరుపై ఈగి సత్యాగ్రహాలనియుకుండచేయుటకు శ్రద్ధవహించుచున్న గాంధి మహాత్మునికే ఈకాల్పులవార్త దిగ్భ్రమకలిగించెను. ౩౨ మంది తుపాకిగుండ్ల దెబ్బలచే మరణించిరనిన, మైసూరులో ప్రాణములు అంతచౌకగా నున్నవన్నమాట!

ఇట్టి కాల్పులు చేయనిచో శాసనములయెడను, పరిపాలన వ్యవస్థయెడను నిర్లక్ష్యభావము ప్రబలగలదని కాల్పులు చేయించిన అధికారులు సమాధానము చెప్పవచ్చును. కాని ఇన్నిప్రాణములను తీసివేసిన తర్వాత శాసనములయెడను, పరిపాలన వ్యవస్థయెడను ఇపుడు గౌరవము ఏర్పడినదాయని మా ప్రశ్న. అంత చులకనగా అన్నిప్రాణములను పోగొట్టుటకు అవకాశమిచ్చు శాసనములను, పరిపాలన వ్యవస్థను మార్చుటకు మైసూరు కాంగ్రెసు వారల మనస్సులు ఇంకను ఎక్కువపట్టుదల వహించుచున్నవి, ఇదివరకు లేని సత్యాగ్రహోద్యమము క్రొత్తగా రానున్నది.

ప్రస్తుతము విదురాశ్వత్థమందలి దురదృష్ట సంఘటనలో ఎక్కువ సంతాపకరమైన అంశమేమనగా, ఈకాల్పులు కాంగ్రెసు వారలమీదగాక అక్కడ రెండు మూడు రోజులనుండిజరుగుచున్న తిరునాళ్లకు వచ్చిన యాత్రికులలో పలువురిని బాధించినవి. ఇంతకు ను పగుంపుపైతుపాకులు ప్రేల్చబడెనో ఆగుంపులో చాల మందికి ప్రభుత్వాజ్ఞలను ధిక్కరించు అభిప్రాయమే లేక యుండవచ్చును, వారలందరు యాత్రసేవించుటకై వచ్చినవారలు. అట్టి నిరాయుధులపై ఇట్టి కాల్పులనిన ఎవరికిగాని విపరీతమనిపించకపోదు. ఈ నిరాయుధులను, నిరపరాధులను, అక్రమసంఘమని ప్రకటించి వారలపై తుపాకులకాల్పించి దేశమంతటి ఆగ్రహము నాకర్షించుట వివేకశూన్యతయొక్క ఫలితముగా నుండవలెను,

ఇంతకును ఈ దురదృష్ట సంఘటన కంతటికిని మూలమేమి? మైసూరు సంస్థానమందు కాంగ్రెసువారలు బాధ్యతాయుత ప్రభుత్వ విధానము ను పరిపాలనా వ్యవస్థకు ముఖ్యలక్ష్యముగ పెట్టుకొని, [illegible] సంపూర్ణముగ [illegible] చేయుచు [illegible] నారు. [illegible] కోరిన దానిని [illegible] రాష్ట్ర [illegible] సంఘమును [illegible] చుటకు మార్గములను యాచించుటకై నియోగించినారు. [illegible] రణ [illegible] బాధ్యతాయుత ప్రభుత్వ [illegible] మిచ్చుటకు కాంగ్రెసువారు ప్రభుత్వము వారిని కోరిరి. కాని అట్టి సుస్పష్టమైన అభయ మొసగబడలేదు. అందుచే కాంగ్రెసువారు ఆరాజ్యాంగ సంస్కరణల సంఘమునకు తోడ్పడ కుండుటకు నిశ్చయించుకొని, బాధ్యతాయుత ప్రభుత్వము నెటులైన సాధించుటకు ఆందోళన చేయుచున్నారు. ఈ ఆందోళన ప్రభుత్వమువారి కిష్టముగా నుండవలెను. అందుచే ఏవిధముననైనను ఈ ఆందోళన నణచుటకు ప్రభుత్వాధికారులు తలపు గలిగియుండురు ఆ దృష్టితోనే ఈ ఆందోళకులు గొప్పగనెంచు జాతీయ పతాకము ని షేధించబడి యుండును.

జాతీయ పతాకము అను రెండవ పతాకము నెత్తుట మైసూరు పతాక ప్రతిష్ఠకు భంగకరమనియు, మైసూరు మహారాజుగారి యెడ అది అవిధేయత యగుననియు అధికారులుప్రకటించుచు, ఆ పతాకను నిషేధించుచున్నారు. కాని మైసూరు కాంగ్రెసు వారలు తమకు మైసూరు మహారాజుగారియెడ ఎట్టి అవిధేయతగాని లేదనియు, మహారాజుగారి పాలనక్రిందనే బాధ్యతాయుత ప్రభుత్వ విధానము నెలకొల్పబడవలెనని తమ కోరికయనియు చెప్పుచు, తమ జాతీయపతాకమువల్ల మైసూరు మహారాజుగారియెడ అవిధేయత చూపబడినట్లు అర్థముకారాదనుచున్నారు. ఒకవేళ మైసూరు కాంగ్రెసు వారలకు తమ మహారాజుగారియెడ భక్తివిశ్వాసములయెడ ఎట్టి భేదాభిప్రాయముగాని లేనప్పుడు వారలు ముఖ్యమైన బాధ్యతాయుత ప్రభుత్వాందోళనలో సంతృప్తిపడుచు పతాకమును గూర్చి అంత పట్టుదల వహించకుండిన, అధికారుల కింతయాగ్రహముకలుగకుండెడిదేమో! కాని అసలు అధికారులకు బాధ్యతాయుత ప్రభుత్వాందోళనమే ఇష్టముకాకున్నచో, పతాకము గాకున్న మనే పైన సాకుబెట్టి ఇట్టి సంఘటనల నెదుర్కొనుటకు సాహసముండగలదు. అటులైనచో ప్రజలకును అధికారులకును సంఘర్షణతప్పదు

మైసూరులో కాంగ్రెసు మంచి పలుకుబడి గలిగియున్నది అక్కడి ప్రజలత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసునాయకత్వము నామోదించినట్లు సభలును, శాసనసభల ఎన్నికల ఫలితములును కూడ విశదపరచుచున్నవి. [illegible] కొత్తసుమీద ప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వ విధానమందు దృష్టియుంచినారని అర్థము. ఇటు ప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వమునకై ఆందోళన చేయునపుడు ప్రజాశక్తులతో ఈ [illegible] యమై నాస్తవపరిస్థితులకు తగినట్లు ఒక సమాధానము కుదుర్చుకొన [illegible] కను [illegible] సాధ్యశాంతికి కీడుకరగునుగాని, ఆ ఆందోళనమణగద్రొక్కబడి నిల్పించుట ఆధునిక ప్రపంచములో నాగుపాము [illegible] నేయుటయే యగును [illegible] కిటను, అన్ని సంస్థానములలో ను ఈ బాధ్యతాయుత ప్రభుత్వవిధానమనునది

దాక్షిణ్య రాహిత్యమే ముఖ్యసాధనము

మహాత్ముని లేఖ

వార్ధాగంజు, ఏప్రిల్ ౨౯

నిన్నటి పత్రికలలో మైసూరు కాల్పుల వార్తలు గాంధి మహాత్ముని విపరీతముగా బాధించివేసినవని మహాదేవ దేశాయిగారు తెల్పుచుమాలము తెలుపుచున్నారు

సంస్థానమునందు నానాటికి విషమించు చున్న పరిస్థితుల పరిష్కరింప జేయుటకు మొన్ననే ప్రజాప్రతినిధులు కొందరు మహాత్ముని సందర్శించుటకేతెంచి యుండిరి మహాత్ముడు లేఖద్వారా తన సూచనల నుల భోపాయము విశద పరచిరి ప్రతినిధులద్వారా తమ ఆమూల్యసూచనలను మైసూరుస్టేటు కౌన్సిలు అధ్యక్షునికి తెలియ పరచిరి.

శాంతిమూర్తులు మహాత్ముని సూచనల నైకొని సర్దారు పటేలుగారిని సందర్శించిరి సూచనలతో వారు యేకీభవించిరి ఘోరవార్తల గాంచి సర్దారుడు దుఃఖించుచు ప్రతినిధులను తిరిగి వారాకు పంపిరి

పరిస్థితులు మారుటచే మహాత్ముడు లేఖను రద్దుచేసిరి విపరీతమగు విషమపరిస్థితు లేర్పడినను ప్రజలు యిదివరకుండినట్టుల దాక్షిణ్య రాహిత్యముగా ప్రవర్తించి తీరుదురని మహాత్ముడు విశ్వసించుచున్నాడు ఈపద్ధతి అవలంబించిన ప్రజల యీ త్యాగముతో వారలభిలషించు స్వాతంత్ర్యము తప్పక ఒడబరు దరని అభిప్రాయ మొసగిరి

సంస్థానాధికారులతో మహాత్ముడు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండుటచే త్వరలో పత్రికా ప్రకటన మొకటి ప్రకటింప నున్నారు. మహాత్ముని లేఖతో నిన్న సాయంకాలము ప్రజాప్రతినిధులగు శ్రీభూపాలు చంద్రశేఖరయ్యగారు మైసూరు వెళ్లిరి

ఒరిస్సాలోని విషమ పరిస్థితి

కలకత్తా ఏప్రిలు ౩౦

ఒరిస్సాలో పరిస్థితినిగూర్చి కాంగ్రెసు అధ్యక్షుడు సుభాషుచంద్రబోసుగారు ఈక్రింది ప్రకటన గావించినారు.

"నేను ప్రజలయందు నా విశ్వాసముంచి, కలకత్తాలో పోయిన సమావేశమందు కార్యకారిణీసంఘము వారు జార్ఘాఫర్ పోర్డు డేయిసుగారిని తాత్కాలిక గవర్నరుగ నియోగించుట నాక్షేపించు తీర్మానము నామోదించునపుడు వారు అనుకూల ప్రతికూలము లన్నిటిని పరిగా ఆలోచించియే అట్లుచేసిరని చెప్పవచ్చును నాను కాంగ్రెసు సూచనను బ్రిటిషు ప్రభుత్వము వారు నిరాకరించుటచే కలుగు ఫలితమును సరిగా గాలోచించి సిగ్గయించుకొనియే ఆ తీర్మానము నామోదించిరి

"డేయిసుగారు గవర్నరుపీఠము పై కూర్చుండబెట్టబడినపుడు ఒరిస్సా మంత్రివర్గము ఏమి చేయునో ఇపుడు చెప్పజాలను కాని మంత్రివర్గము ప్రతిఘటించుచున్నను క్రింది అధికారిని తాత్కాలిక గవర్నరుగ నియోగించబడినపుడు ఆత్మగౌరవముచే రాజీనామానీయక తప్పదని లేఖముచే ఆశ్చర్యము కలుగరాదు ఈసందర్భమునందే నొక హెచ్చరిక చేయవలసియున్నది డేయిసుగారిని గూర్చి తాము గావించుకొనిన నిర్ణయమును బ్రిటిషుప్రభుత్వమువారు మార్చుకొనకపోవచ్చును ప్రస్తుత మంత్రివర్గము రాజీనామానిచ్చుచో తాత్కాలిక మంత్రివర్గము నేర్పరచి తాత్కాలిక గవర్నరుగారి ఉద్యోగపు గడువు పూర్తికాగానే, ప్రస్తుత కాంగ్రెసు మంత్రివర్గమును అధికారస్వీకారము చేయుటకు కోరవచ్చును. కాని ప్రభుత్వమువారు వారలను కొనువట్లు కాంగ్రెసు నడమకొనవని దృఢముగా నమ్మకొనియుండ నవసరములేదు

"కాంగ్రెసు వదలినచోట సులువుగా తిరిగి ఆకురు పెట్టజాలదు. అనగా పరిస్థితి విషమముగానున్నదని యర్థ ము. కనుక బ్రిటిషు ప్రభుత్వమువారి తీర్మానము ఎట్లున్నను, వారలు విషమస్థితిగాని సిద్ధాంతమును నిల్పుటకై కాంగ్రెసు పట్టుదలనుగాని — మలకనగా చేయురని ఆశించుచున్నాము.

ప్రజల [illegible] లను వశపరచుకొనియున్నవి. ఈ భావమును వదలించుట చాలకష్టము దీకేటల్లు పరిపాలనలు యూరపులో న్యాయమైన వ్యక్తి స్వాతంత్ర్యములకు ఆటంకములిడ్డుచు, ప్రజాప్రభుత్వవిధానములకు కొలవారల సంకల్పమునకు బలము కలిగించుచున్నవి ఈస్థితి [illegible] సంస్థానములు గాక, ప్రజాశయమును గమనించకయు, [illegible] వ్యాపించియు, వానికి సిద్ధముగ ప్రజ [illegible] మలచేయునో, [illegible] సకరముగ అశాంతిని [illegible] తాయము ప్రజాక్షేమము [illegible] ను [illegible] పడిపోజాలరు మైసూరు [illegible] సూచించుచున్నవి.

డేయిసుగారు తాత్కాలిక గవర్నరగుచో ఒరిస్సా మంత్రివర్గపు రాజీనామా తప్పదు,

నడుమంత్రపు నియామకము పిల్లచేష్టలు

గాంధి మహాత్ముని ప్రకటన

బొంబాయి ఏప్రిలు ౩౦

గాంధిమహాత్ముడును సర్దార్ వల్లభాయి పటేలుగారును ఒరిస్సాలో తాత్కాలిక గవర్నరుగ మంత్రులక్రింద పనిచేయు ఒక ఐ. సి. యస్. అధికారిని నియోగించుటకు తీర్మానించడుటనే ఏర్పడిన పరిస్థితినిగూర్చి చర్చించినట్లు కనపడుచున్నది మే ౫ వ తేదినాడు డేయిసుగారు తాత్కాలిక గవర్నరు పనిలో చేరినచో, ఒరిస్సా మంత్రివర్గము రాజీనామా నొసగవలెనని తీర్మానము చేయబడినది.

గాంధిమహాత్ముడు ఈక్రింది ప్రకటన గావించిరి:—

"ఒరిస్సా ప్రభుత్వము క్రింది ఉద్యోగియగు డేయిసుగారు తాత్కాలికగవర్నరుగా నియోగించబడుటవలన గొప్ప విషమస్థితి ఉదయించగలదను భయము కలుగుచున్నది ఈవిషయము పైకచూచుటకు చిన్నదిగ నుండెను వారు ఈ తాత్కాలికోద్యోగము తర్వాత ఉద్యోగము నుండి విరమించుకొనగలరను సమాధానము అంగీకరించబడిన తప్పునకు తగినంత ప్రాయశ్చిత్తమని తలంచబడినది నా అభిప్రాయమందు అదియొక ప్రాయశ్చిత్తమే గాదు

వారు శాశ్వతముగు తమ పూర్వపుపనిలో చేరినను అందు తప్పు ఏదిగాని ఉండదు కాని మంత్రులు మిరటుగా నుండదలచుచో, వారలు తమపూర్వపుఉద్యోగ గవర్నరు తమక్రింది ఉద్యోగియైన బాగుండునని రహస్యముగా కోరుచుండవచ్చును వచ్చిన చిక్కంతయు ఏమన, క్రిందిఅధికారి తనరాష్ట్రమునకు తాత్కాలికగవర్నరు అగుచున్నాడు. అట్టిగవర్నరుతో మంత్రులు ప్రతిరోజు పని చేయవలసియుండురు సంతకమునకై ఎత్తములను ప్రతిరోజు గవర్నరుకు మంత్రులు పంపవలసియుండురు. మంత్రులసభలకు గవర్నరు అధ్యక్షతవహించవలసియుండును

బూటకము

ఇదంతయు అసంగతముగను అనుచితముగను నున్నది, దీనిచే రాష్ట్రీయ స్వాతంత్ర్యము గొప్ప బూటకముగుచున్నది. ఈస్వాతంత్ర్యము నిజమైనదేయగుచో, ఇది సంపూర్ణ స్వాతంత్ర్యముగ వికసింపవలెనన్నచో, పైఅధికారులు పూర్వమువలె ఏమియు చేయరాదు అతడు చేయు ప్రతిపనియు ఒక నిబంధనకు లోబడియుండవలెను, ఒక సంప్రదాయమునకు బద్ధమైయుండవలెను అది గవర్నరుజనరలు యొక్కగాని, ఇండియాసెక్రటరీగారి యొక్కగాని ఇష్టముపై ఆధారపడి యుండరాదు విదంపుకాధికారి యొక్క గౌరవమంతయు ఇష్టమున్నను లేకున్నను పరిపాలితులకు విధేయులుగ నుండుటపై ఆధారపడియున్నట్లే గానిష్టపడి విదంపుకాధికారము వదలుకొని, స్వాతంత్ర్యము నిచ్చినపై అధికారియొక్క ప్రతిష్ఠ ఎల్లప్పుడును అధిక సంఖ్యాక పక్షము యొక్క అనుకూల్యమును పాటించుటలో యుండును స్వాతంత్ర్యము సరిగా వికసించుటకును సంఘర్షణలుతప్పించుకొనుటకును ఇంతకంటె మరియొక మార్గము నాకు తోచుటలేదు

మైసూరుగారును, గవర్నరులును భారతదేశమందు మంత్రులవలదనిన ఎట్టికొలవగాని చెప్పుకొనకుండ ప్రశంసించినారు భారతరాజ్యాంగ శాసనమందు కావలసినంతకంటె ఎక్కువ అధికారములే యొసగడియున్నవి వాటిని ఉపయోగించవలసిన అవసరమును మంత్రులు కలిగించలేదు అధిక సంఖ్యాక పక్షము యొక్క [illegible] పజలమాక్కులను గూర్చి [illegible] జాగరూకతతో నుండుటను [illegible], పక్షముగాని పై అధికారిచేయు ఒక్కతప్పుగాని [illegible] సృష్టినుండి [illegible] తొలగింపుటకు [illegible]

నడుమంత్రపు మంత్రి [illegible]

ఇట్టిదృష్టితో చూచినచో కాంగ్రెసు ప్రస్తుత నియామకమును ఆక్షేపించకుండ నూరకు పో జాలదని నాకు తోచుచున్నది. డేయిసుగారు గవర్నరుస్థాన మలంకరించిన వెంటనే రాజీనామా నిచ్చెదమని ఒరిస్సా మంత్రివర్గము బెదరించినటుల నేను వినుచున్నాను పరిపాలన సాగించుటకై అప్పుడు నడుమంత్రపు మంత్రివర్గము బెదరించినటులనే వినుచున్నాను అప్పుడు పరిపాలన సాగించుటకై నడుమంత్రపు మంత్రివర్గమును వినియోగించెదరని తెలియుచున్నది తాత్కాలిక గవర్నరుగారి గడువు ముగిసి, అసలు గవర్నరు సెలవునుండి తిరిగిరాగానే, ఏదోయొక మార్గమున ప్రస్తుత మంత్రివర్గమును తిరిగి స్థాపించెదరని తెలియుచున్నది, అది న్యాయమగాదు అట్టిఏర్పాటుకులొంగుచో కాంగ్రెసు పతనము చెందును. రాష్ట్రీ పరిపాలనము పిల్లలాటగాదు, ఇది ఎంత సాహసహీనమైనపనియో, ఎంత చిక్కులతోగూడిన పనియో కాంగ్రెసు కిపుడు తెలియుచున్నది ఒరిస్సా శాసనసభా సభ్యులలో అధిక సంఖ్యాకులకు ప్రతినిధులై నుండు నిజమైన మంత్రులు, తమ రాష్ట్రీ పరిపాలనము అసలు గవర్నరుయొక్కగాని, లేక తాత్కాలిక గవర్నరుయొక్కగాని ఇష్టమునకు తగినట్లు నడుచుటైన బాధ్యతారహితులైన క్రొత్తవారిచేతులలోనికి పోవుచుండ తమ శేయము పట్టునట్లు చేరక చూచుచుండజాలరు

కొంతకాలము, కొంచము మించులోపల ఈ [illegible] ఆలోచించినచో [illegible] కలిగించుటకు కొన్ని మార్గములు గలవు కాని ఆట్టిమార్గ మొకటి [illegible] కొనవలెను [illegible] మార్గము [illegible] దమని నే [illegible] చుచున్నాను"

డేయిసు గారి నియామకము మారదు

కాంగ్రెసు మంత్రివర్గపు రాజీనామా తప్పదు

కలకత్తా ఏప్రిలు ౩౦

డేయిసు గారిని తాత్కాలిక గవర్నరుగ నియోగించుటకై గావించుకొనబడిన నిర్ణయము మారునట్లులేదు అందుచే ఒరిస్సా మంత్రివర్గము వారి రాజీనామా తప్పునట్లు లేదు. అని ఆనంద బజారు పత్రిక కు తెలియుచున్నది.

ఇస్మాయిల్ గారు విదురస్వాత మేగుట

బెంగుళూరు: మే ౧

పాలకసభ్యులగు రాజగోపాలాచారి గారితో ప్రధానామాత్యులగు సర్ మిర్జాయిస్మాయిల్ గారు విచారణసంఘ మేర్పరచుటకు విదురస్వాతగ్రామ మేగిరి

వాలెన్షియాపై విద్రోహుల విమానముల బాంబులు.

వాలెన్షియా ఏప్రిలు ౨౫

మూడు విద్రోహ విమానములు వాలెన్షియాపై ఈఉదయము బాంబులు వేయుటచే ౨౦ మంది చచ్చిరి, ౬౦మంది గాయపడిరి.

రష్యా బేసి స్పెయిను తాటస్థ్య సంఘము.

లండను: ఏప్రిలు ౨౫

స్పెయినులోకి విదేశములనుండి వాలంటీరులు ఆయుధములు మున్నగునవి పోకుండజేయుటకై ఇదివరలో తాటస్థ్య సంఘము ఆనునది ఏర్పడి పనిచేయుచుండెనుగదా! ఇటీవల రష్యా అతృప్తిచెంది ఆసంఘమునుండి తొలగియుండెను ఇపుడు రష్యాలేకున్నను బ్రిటిషు, ఇటలీ జర్మనీలు ఆసంఘకార్యములను జరిపింప నిశ్చయించిరి.

జిన్నా, మహాత్ముల సంభాషణలో ఆశాంకురము?

మూడు గంటలు మూడవవారు లేకుండ రహస్యాలోచనలు

సంభాషణలు మరల సాగించబడును

ఈలోగా మహాత్ముని వరిహద్దురాష్ట్ర యాత్ర

బొంబాయి ఏప్రిలు ౨౮

గాంధి మహాత్ముడు హిందూ మహమ్మదీయుల సంఖ్యాతమ సమస్యపూర్ణముల గూర్చి జిన్నా గారితో సమ్ముఖమున సంభాషించుటకై, తన కార్యదర్శులగు మహాదేవ దేశాయి, ప్యారీలాల్ గార్లతో కలిసి నిన్న సాయంకాలము వర్ధాలో బొంబాయికి పోవు మెయిలెక్కి ప్రయాణమైరి. ఆ మెయిలు నేడుదయము మాతూలుంగ రాబడిన గంటకంటె ౧౫ నిం॥ ఆలస్యముగా దాదర్ స్టేషను చేరెను. అక్కడ సర్దార్ వల్లభాయి పటేలు, బొంబాయి హోం శాఖ మంత్రి ... కాంగ్రెసు స్థాయి సంఘ కార్యదర్శి ఆచార్య కృపలాని, పేటు జమ్నాలాల్ బజాజ్ మున్నగు కాంగ్రెసు వారలు స్వాగతమిచ్చి, మహాత్ముని, వారి కార్యదర్శులను కారులో జుహూకు తీసికొని పోయి ...

జిన్నా గారితో కాంగ్రెసు అధ్యక్షుడు సంభాషించును

కలకత్తా ఏప్రిలు ౨౮

జిన్నా గారితో గాంధి మహాత్ముడు సంభాషించినందువలన ఫలితముగాని కొన్ని విస్పష్టమైన అంశములు తేలినవనియు, వాటిని గూర్చి జిన్నా గారితో కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు సుభాసు చంద్రబోసు గారు సంభాషించగలరనియు ఆశించుచున్నారు ...

హిందీ వద్దనుటకై సత్యాగ్రహము

సేలం తమిళుల పట్టుదల

మదరాసు, ఏప్రిలు ౩౦

శాసనోల్లంఘనమే అత్యావసరము

ఢిల్లి, ఏప్రిల్ ౨౮

విలాసవీధి

(ఒక విహారకుడు)

బోర్డులసిచ్చు

అసలు ప్రతిమనిషికీ రుచులుంటాయి. ఒకడు కడుపు నిండితే చాలు అనుకుంటాడు, దృష్టి ఆతనికి స ... చూస్తాడు ... పోలుతో ఉంటాడు ... బోర్డులు ... ఏమిటిచెప్పడం, ఏదు కొంతముందే బోర్డు వ్రాసి ... అందులో తెలుగుబోర్డులు ఆకర్షించినంత అవివాళ్ళకూడా ... ఎంతబిడ్డా అంధ్రబిడ్డ కాదండీ!

ఇటీవల మనవాళ్లు Small cause court కి ఏదో తెలుగులో తర్జుమా చేశినట్లు జ్ఞాపకం. ఐతే ఈలాంటి తర్జుమాలు జనసామాన్యానికేం బోధపడ్తాయి? ...

కొన్ని విభాగములు

విషయం	మూలమీది అర్థం	వాడుక
౧ అంధ్రనా (నిజాం రాష్ట్రం)	...	...
౨ ఆశా సంగము	...	...
౩ ...	...	...
౪ ...	హిందూ మునల్మాను ...	ఒకమాదిరి ఉత్సాహం
౫ త్యాగ మూర్తి	గాంధీ మహాత్ముడు	...

(ఇంకా వున్నాయి)

పరివర్తనం

ఇంగ్లీషు తెలుగు

ఉర్దూ తెలుగు

౨౦ ఏట స్త్రీకి పురుష చిహ్నము ఉదయించుట

౨౦ నిమిషముల వ్యవధితో

జన సమూహముపై నాలుగు మారులు

శాంతి సంరక్షకుల మారణాస్త్ర ప్రయోగము

మైసూరు దురంతపు ఘోర వివరములు

ఆక్షణమున మరణించినవారి సంఖ్య ౩౬

(గోలకొండ ప్రత్యేక విలేఖరి)

బెంగళూరు ఏప్రిల్ ౨౮

విదురస్వాతము నందు గత సోమవారము ...

మరణాంతర పోలీసువారి ...

అమానుషకృత్య నిరసనము

పత్యాగ్రహము సాగించుట

... దవరము బొంబాయి శాసనసభ్యులు కర్నాటక ... కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ నారాయణరావు జోషి గారు ... విషాదముతో హృదయ సానుభూతిని మైసూరుస్టేటు కాంగ్రెసు సంఘమునకు తెలిపిరి.

విదురస్వాతమ వద్ద దురంతమ ఘోరకృత్యము మైసూరు కాంగ్రెసు అధ్యక్షులు మహాత్మునికి, శ్రీ సుభాషచంద్రబోసు గారికి తంతి మూలమున విశదపరచిరి.

హాంకాంగ్ ఏప్రిల్ ౨౮

షాంఘాయి రైల్వేకు ఉత్తరమున ... మైళ్ల దూరములో ... పట్టణము శత్రువశమైనట్లు చైనావారు ఒప్పుకొనుచున్నారు. కాని జపానువారు ఇంకను ముందుకు రాకుండ అడ్డగించుటకై పోరాడవలసినదిగ సేనలకు ఆజ్ఞాపించినారు.

జయపూరు మహారాజును సికారు ఎస్టేటు అధిపతి ప్రతిఘటించుట.

జయపూరు ఏప్రిల్ ౨౮

సికారు జయపూరు సంస్థాన మహారాజు ... సికారులో రావురాజాగారు కోటలోనికి వెళ్లుటకు కొందరిని కాపలాయుంచి, వగరరక్షణార్థము ఆయుధపాణులను నియోగించెను. జయపూరు మహారాజా గారి ఆజ్ఞలను శిరసావహించినచో మహారాజా గారు ఉదారముగా ప్రవర్తించెదరని ఎంత చెప్పినను రావు రాజాగారు వినిపించుకొనలేదు. మహారాజా గారు ప్రత్యేకముగా పిలిపించగా సికారుయువరాజు కెప్టెను గారితో కలిసి మాట్లాడుటకు రావురాజా నిరాకరించెను. రావురాజా గారి రాయబారమునకు దగ్గరమిచ్చి సికారు ప్రజలతో మాట్లాడు జయపూరు ప్రధాని తిరిగి జయపూరు వెళ్లెను. రావు రాజాగారిటులే ప్రవర్తించుచో కఠినచర్యకై కావలెనని హెచ్చరించిపోయెను. ప్రజలలో జయపూరు సంస్థాన ధిపక్షము వహించువారలు ...

"అన్యాయములు అమానుషములు"

సుభాష్చంద్రబోసుగారి మనోభావన

కలకత్తా, ఏప్రిల్ ౨౦

"వార్తా పత్రికల విషయములు సర్వ సామాన్య సానుని హృదయమునందు మైసూరు కాల్పులు కేవల మన్యాయ పూరితములు, అనధికార దురంతరములనియు, సంస్థాన ప్రజలు జె్వ రాహిత్యులుగా ఉండిరనుటకు జాలు మిగుల ప్రతిబంధకముగా గలదు. ఆదిపూర్తిగా అమానుషచర్య" యని కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ బాబు సుభాషచంద్రబోసు గారు మైసూరునందు జరిగిన దురంతముగురించి తమదుఃఖము విశదపరచుచు నుడివిరి.

"పత్రికలలో చదివిన దురంతవిషయములు పూర్తిగా సత్యములని బొంబాయి, బెల్గాం, బెంగుళూరునుండి వచ్చిన తంతివార్తలను నేను సంబారానంతరము చూడగలిగితిని. భావి కాలమునందు మరెట్టి ఘోర వయిన మారణమగు మన్నను సంస్థానప్రజలు మాత్రము సంపూర్ణముగా ధైర్య్ రాహిత్యముతో ప్రవర్తించెదరని విశ్వసించుచున్నాను. వారందరు ఈ సమర్థ మాలంబించిన భారతదేశపు సంపూర్ణ సానుభూతి బడసితీరెదరు"ని విశదపరచిరి.

బోసుగారు సంస్థానాధికారులను పాశవికమగు నిర్బంధ విధానములుమాని ప్రజలతో సమరసముగా ప్రవర్తించిన గౌరవప్రదముగా నుండగలదని అభిప్రాయ మొసగిరి.

కాంగ్రెసు అధ్యక్షులు తమ సానుభూతి విశదపరచుచు "త్యాగమొక్కటే నిరర్థకము గాక బలిదేని స్వాతంత్ర్య సంపాదనకిదియే ముఖ్య మార్గము"ని ప్రజలకు తెలియపరచిరి.

షాంటుంగులో జపాను పాలన వ్యవస్థ.

టోకియో ఏప్రిల్ ౨౮

... షాంటుంగులో ... ప్రభుత్వము ... సిపాయీలను ...

హెచ్చరిక

ఇదే ఇట్లుండగా వారమురోజులనుండి సికారులో ప్రజలు హర్తాలు చేయుచున్నారని అలహాబాదులో కాంగ్రెసు స్థాయిసంఘ కార్యాలయమునకు తంతివార్తలు చేరినవి. ప్రజాపక్షమున ఒక రాయబారం వర్గము జయపూరు ప్రధానితో కలిసికొని ప్రజల న్యాయమైన కోర్కెలను తెలుపుకొనెను. ప్రస్తుతసమయమున రావు రాజాను జయపురము తీసికొని వెళ్లుటకు సికారు ప్రజలెంతమాత్రము ఇష్టపడుటలేదు.

రెండు రైలుబండ్ల సేనలరాక

జయపూరు ఏప్రిలు ౨౮

జయపూరునుండి సికారుకు నేడు రెండు రైలు బండ్ల సేనలు, గుఱ్ఱపుదళము పంపబడినవి.

రాష్ట్రపు క్షామ పరిస్థితి

నీటి, మేత, కరువేగాక పైరు రోగము ప్రబలియున్నది

కాలమాన నివేదిక

౨౬ ఏప్రిల్ [౧౩౪౭ ఫసలీ] తో అంతమగు వారమున రాష్ట్రమందలి కాలమాన మిటులుండెను —

రాష్ట్రమునందచ్చటచ్చట, ముఖ్యముగా మహారాష్ట్ర ప్రాంతమునందు [నాందేడు, గుల్బర్గా] కొన్ని చినుకులు కురిసినవి. మొత్తము పై పవనస్థితి వేడిగానుండెను.

ఉష్ణ పరిమితి

నిజామాబాద, వరంగలులో ఉష్ణపరిమితి ౧౦౬ డిగ్రీలు, ఔరంగాబాదలో ౭౦ డిగ్రీలు వుండెను. రాష్ట్రమందంతట ఆర్ద్రత లోపించియుండెను.

ఆర్ద్రత స్థితి

ఔరంగాబాద (—౨౧), నిజామాబాద (—౧౩), గుల్బర్గా (—౨౧), రాయచూరు (—౨౯), హైద్రాబాదనగరము (—౨౫), వరంగలు (—౧౫),

పంటలు: పైరులు

నిజామాబాద, ఔరంగాబాద, బిదరు ప్రాంతములందింకను కోయబడలేదు. తాబీ పైరులు కోయబడినవి నిజామాబాదలో పైరురోగము తగ్గుచున్నది. నీటిలోటవలన, రోగమువలన కరీంనగర ప్రాంతములో కొంత పైరు నశించినది. రాబోవు పైరుకు భూమి తయారు చేయబడుచున్నది.

నీరు: మేత

రాష్ట్రమందలి ౧౧ జిల్లాలలో నీటికొరవుగలదు, వరంగలు, కరీంనగరం, మహబూబునగరం, నల్లగొండ, గుల్బర్గా, బిదరుజిల్లాలలో పశువులకు మేతకరవు చాలాకలదు. రాయచూరునందు పైరురోగము నశించుచున్నను వరంగలు, నిజామాబాద, మెదకు, బీడు, బిదరుజిల్లాలలో యింకను ప్రబలియున్నది నల్లగొండయందు సహితము పైరురోగము ప్రారంభమైనది,

ధాన్యము. దరలు

ధాన్యపుధర లిటులుండెను.

గోధుమలు	౧౩ శేర్లు రు ౧ కి	
బియ్యము	౭౧ ,,	,,
జొన్నలు	౧౪½ ,,	,,

వర్షము

వరంగలు	౦ ౧౭
మహబూబు నగరము	౦ ౧౦
ఔరంగాబాద	౦ ౧౩
బీడు	౦.౨౦
పర్భణి	౦ ౦౪
ఉస్మానాబాద	౦ ౨౨
రాయచూరు	౦ ౦౩
బిదరు	౦.౧౯

రాష్ట్రమునందు సామాన్యముగా ౦ ౦ ౭ భాగముల వర్షము కురిసినది.

మ.ఘ.వ. నైజాం స్టేటురైల్వే

నోటీసు

సికింద్రాబాదు—ద్రోణాచలము సెక్షనులోని ప్యాసింజరుబండ్ల రాకపోకల కాలముల మార్పులు

1 మే 1938 ఆదివారమునుండి సికింద్రాబాదు-మహబూబునగర్ సెక్షన్ మరియు సికింద్రాబాదు—ద్రోణాచలం సెక్షనులలోని ప్యాసింజరుబండ్ల రాకపోకలకాలము యీక్రింది విధముగా మారును,

		36 డౌన్ ప్యాసింజరు	28 డౌన్ ప్యాసింజరు	38 డౌన్ ప్యాసింజరు
సికింద్రాబాదు	పోక	6-40	21-20	17-35
హైద్రాబాదు యం.జి.	,,	6-56	21-40	17-58
మహబూబునగరం	రాక	9-43	0-27	21-10
	పోక	9-51	0-35	
కర్నూల్ టౌన్	రాక	13-26	4-10	
	పోక	13-38	4-22	
ద్రోణాచలం	రాక	14-56	5-40	

		35 అప్ ప్యాసింజరు	27 అప్ ప్యాసింజరు	37 అప్ ప్యాసింజరు
ద్రోణాచలం	పోక	10-30	21-12	
కర్నూల్ టౌన్	రాక	11-38	22-21	
	పోక	11-50	22-33	
మహబూబునగరం	రాక	15-47	2-27	
	పోక	15-55	2-37	6-57
హైద్రాబాదు యం.జి.	రాక	18-44	5-29	10-06
సికింద్రాబాదు	రాక	19-12	6-00	10 27

1 మే 1938 నుండి నెం. 36 డౌన్ ప్యాసంజరుబండి జామె ఉస్మానియా వద్ద ఆగదు. కాని బాలానగరం, గుల్లపల్లి, కొరూరు, కురుమూర్తి, పూడూరు మరియు ఇటికాలవద్ద ఎక్కు, దిగు ప్రయాణీకుల సౌకర్యార్థము ఆగును.

1 మే 1938 నుండి 27 అప్ ప్యాసింజరుబండి గుల్లపల్లివద్ద ప్రయాణీకుల సౌకర్యార్థము ఆగును,

పూర్తి వివరముగా కాలములు కోరువారు స్టేషనులలోని పెద్ద రాకపోకల కాలములపట్టీను చూడగలరు.

చీఫ్ ట్రాన్స్పొర్టేషన్ సూపరింటెండెంటు

ప్రజల, రావు రాజాగారి ధన మాన ప్రాణముల అపాయ స్థితి

జయపుర సంస్థానమువారు ప్రజాభీష్టమునకు ప్రతికూలముగా ప్రవర్తించుట

సిమ్లా, ఏప్రిల్ ౨౭,

గాన్నేకరయందు పరిస్థితులు విషమించినవి.

శాఖాధ్యక్షులగు యస్.యంగ్, సైనికాధ్యక్షులగు కర్నల్ ఫించ్‌గారు రాష్ట్రమునందేర్పడిన విపరీతపరిస్థితుల నివేదపరచుటకు జయపుర సంస్థానమునకేగిరి వీరివిషయమున తుదిపరిష్కారమువరకు అచ్చటనే యుండెదరు. పరిష్కారానంతరము వీరు తిరిగి యిచ్చటికి వచ్చెదరని అసోసియేటెడు ప్రెసు విశేషవిలేకరు నుండి తెలుపుచున్నాడు.

ఈ సందర్భమున నగరమున్నంగించుటకు రావు రాజాగారిని ప్రతిబంధించుట కెత్తుచున్న మారోపాయములన్నియు విఫలము లగుచున్నవి. ఒకవేళ జయపురసంస్థానమువారి నగర రక్షకశాఖభటులు, సైనికులు సేకర్‌నగరమును ముట్టడించుటకు ప్రయత్నించిన సమరము సిద్ధించుట నిశ్చయమున్నటుల గలదు. నగరిద్వారము వద్ద ఫిరంగి పెట్టబడినది కోటచుట్టు చక్కని సైనికభటులు సశస్త్రముగా కాపలాగాయుచున్నారు. సుమారు ౨౦౦ రాజపుత్రులు లాఠీలతో నగరద్వారమువద్దగలరు అప్పుడప్పుడు నగరాంతర్భాగమునుండి “రావురాజాకీజై” యను ధ్వనులు వినవచ్చుచున్నవి.

పుట్టుపూర్వోత్తర విషయములు

జయపుర సంస్థాన ప్రభుత్వము సేకరు రాజకుమారుణ్ణి వారిబంధువుల, సంరక్షకుల యిష్టమునకు ప్రతికూలముగా యింగ్లాండు పంపుటకు నిశ్చయించెను. రాజకుటుంబమునకు వీరేకైక పుత్రులగుటచేతనే వివాహమునకుపూర్వ మంతదూర మెంకరిని ఒంటరిగా బంపవలదని వారి బంధువులు తెలిపిరి చాలాపరికీ కోరిక వారి వంశాచార మనుసరించుచున్నది ఈ సందర్భములో సేకరు రాజమాత రెండురోజు లుపవసించెను దీనివలన సేకరు ప్రజలు మాడలి రాకుమారుని సంరక్షణార్థము తమసర్వస్వమర్పించుటకు నిశ్చయించిరి సంస్థానాధికారులను యీ విషయ మాపుదల చేయుటకు, మున్నతాధికారుల మార్పుటకు ప్రజల రాయబారవర్గమొకటి బహిరంగసభద్వారా యేర్పరుపబడినది ఈ విషయములో బొంబాయియందేర్పడిన సంఘమువారు రాజప్రతినిధిగారిని, అబూపర్వతముపై తాత్కాలికముగా నివసించుచున్న అధికారులను జోక్యము కలిగించుకొనుటకు ప్రార్థించిరి

సంస్థానమునందంతట హడ్తాలు జరుపబడుచున్నవి. నేటికి ౧, రోజులైనది ప్రజల, రావు రాజాగారి ధనమాన ప్రాణము లపాయస్థితియందున్నవి. పరిస్థితులు పూర్తిగా విషమించినట్లు విషయములు సేకరునుండి బొంబాయి సంఘమువారికి తంతిమూలమున చేరినవి.

క్రాంబీగారి అనారోగ్యము

ప్రభుత్వ ప్రకటన శాఖవారు యీక్రిందివిధముగా తెలుపుచున్నారు —

“౧౪ ఏప్రిలు ౧౯ నాటి మీ పత్రికలో ప్రకటించబడినవార్త విషయములో క్రాంబీగారి ఆరోగ్యము బాగుగాలేనందువలన వారు వెంటనే ఆదాయశాఖ కార్యదర్శి ఉద్యోగవిధులకు పూనుకొనజాలనందువలన వారు సెలవుపైపోయిరనియు, ఇపుడు తాత్కాలిక ఆదాయశాఖ మంత్రిగ పనిచేయుచున్న క్రౌష్టన్‌గారిస్థానములో ఆదాయశాఖ కార్యదర్శి నొకనిని వెంటనే నియోగించుట అవసరమగుటచేత మద్రాసురాష్ట్రము ఒకానిలోనిను సర్వెంటులగు గ్రిగ్సనుగారు నియోగించబడినారు తాత్కాలిక మంత్రిగారికి తమను భేదాభిప్రాయము గలుగుటచే క్రాంబీగారు హైదరాబాదు నుండి వెడలిపోయిరని మీరు ప్రకటించినది తప్పు.

మైసూరులో మార్షల్‌లా?

నరసింగరావుగారి ప్రకటన

(గోలకొండ విలేఖరి)

బెంగుళూరు, ఏప్రిల్ ౩౦

మైసూరు సంస్థానమందలి విదురస్వాతమందు జరిగిన ఘోరదురంతము గురించి శ్రీ సి. యన్ నరసింగరావుగారు తమ విషాదము తెలుపుచు యిటులనుడివిరి —

“సంస్థానమంతయు నించుమించుగా మార్షల్‌లా—సైనిక పరిపాలనము—క్రిందలోబడినటులగలదు మైసూరు పోలీసుశాసనమందలి ౩౯, ౪౯ సెక్షనుల, ౧౪౪ సి పి సి సెక్షన్ ప్రకారము బహిరంగసభలపై, ముఖ్యప్రజలపై నిషేధాజ్ఞలు ప్రయోగింపబడినవి జిల్లా మేజస్ట్రేటుగారి ఆజ్ఞ యందలి విచిత్రపదజాలము వలన ప్రభుత్వాధికారుల, అమానుష కృత్యములు ప్రజలువిశదపరచ వీలులేదు. స్థానిక పత్రికలు—దేశభాషయందు ప్రకటింపబడుచుండిన ౩ పత్రికలు—ఆపివేయబడినవి ఇకజేశీయుల కేవార్తలు చెందవీలులేదు సంస్థానమునందు జరుగుచున్న విషయములు దేశీయుల కందజేయు భారము సంస్థానేతర భాగపు పత్రికలపై వేరిని గలదు పరిస్థితులను శాంతపరచుట కింకను యవకాశముగలదు ప్రజలుమాత్రము మెన్నికష్టములు సంభవించినను శాంతముగా, దౌర్జన్యరాహిత్యముగా నుండుటను కోరుచున్నాను”

కాల్పుల విచారణ నిశ్చయింపబడలేదు

విదురస్వాతమునందు జరిగిన కాల్పుల విచారించుటకిదివరకును స్వతంత్రవిచారణ సంఘమేదియు ప్రభుత్వమువారివలన యేర్పరుపబడలేదని రూఢిగా తెలియుచున్నది ఈవిషయమున ప్రభుత్వమువారింకను పరిష్కరించనటుల అధికారవర్గమునందు అనుకొనబడుచున్నది

రైతు అభ్యుదయమునకు విప్లవ పతాక ప్రతిష్ఠాపనము

బరోడా సంస్థానపు రైతుల విజయవంతె యుద్యమము

బహుకాలమునుండి అన్యాయముగా ఆచరింపబడుచున్న బటాయిపద్ధతి అంతరించుట

ఇందూలాల్ యాజ్ఞిక్

బరోడా సంస్థానమునకుచెందిన నవసారి జిల్లాలోని మంగరోలు తాలూకాలో లాచేటు అను చిన్నగ్రామమొకటి గలదు జనాభా సుమారు ౫౦౦. ఉత్సాహపూరితులగు ఆగ్రామపు రైతు లారంభించినయుద్యమము యితరులకాదర్శప్రాయముగా గలదనుట నిశ్చయము. సూరతు మొదలగు జిల్లాల ప్రాంతములందు విజయవంతముగా జరిగిన రైతుయుద్యమము వలన యీగ్రామమందు రైతు అభ్యుదయమునకు బలమగు బీజవాపనము చక్కగా జరిగినది

హరిపుర కాంగ్రెసు సమావేశమునకు రైతుల యిక్కట్టులు వివరముగా విశదపరచుటకు రైతు లాహ్వానింపబడిరి రైతులందరకు ఉత్సాహముతో “సగము పాలు— బటాయి— పద్ధతి యంతె మొందించుచు”ను నాదములతో బయలుదేరిరి. సంస్థానాధికారులు తగురీతిగా యొత్తిడిచేయుట కాజ్ఞలు ప్రసాదించినను యీబటాయి పద్ధతి మంగరోలు మొదలగు తాలూకాలలో విపరీతముగా గలదు.

లాచేటుగ్రామమందలి పలుకుబడిగల రైతు అగు శ్రీ చందూభాయి గారు ఆరేటు మాండ్వి తాలూకా యందలి బహిరంగ సభలో బటాయిపద్ధతి ప్రకారము శిస్తు భూస్వామికి చెల్లించ దలచలేరని స్వామి సహజానందు గారితో నుడివిరి. స్వామిగారు వీరి సాహసమును ప్రశంసించి విజయవంతముగా సాగించుటకు ప్రోత్సహించిరి.

కాంగ్రెసు సమావేశ దినము మేతెంచెను. రైతులు తండోపతండోపములుగా బయలుదేరిరి సుమారు ౩౦ మంది రైతులు (లాచేటు గ్రామవాసులు) అసమానవేశమున పాల్గొని నూతనోత్సాహము, కార్యదీక్షతో స్వగ్రామము మేతెంచిరి

ప్రత్తి పైరు సిద్ధముగానుండెను. ప్రత్తియేరబడి రైతుల గుడిసెలలో చేర్చబడెను. అదివరకే సుమారు ప్రతిరైతు ౧౦౦ రైతులు శిస్తుల మూలమున, ఋణములవలన తమ భూములను సాహుకారుల వశపరచి యుండిరి ప్రత్తి గుడిసెలలో చేరుటగాంచి సాహుకారులు, భూస్వాములు తమ ఆట్టహాసములతో బటాయి ఫలితము పొందుటకు రైతుల ముట్టడించిరి. గుడిసెల ఆక్రమించిరి.

వీరి దౌర్జన్య మార్గములుజూచి “యుండెటుల జరుగవలె? ఏమిచేయవలయును”ను ప్రశ్నలే రైతునోటినుండి యుచ్చరింపబడుచుండెను రేయింబవలు యొండనక, వాననక, అన్నాహారములు, నిద్ర లెక్కించక కష్టపడి పండించిన పుదాస పంటలో సగభాగము తెంకరేశ్వరుల ముడుపుగా భూస్వాముల కదిరకే అప్పగింపబడియుండెను. ఇట్టిస్థితియందుతిరిగి ప్రత్తిలో సహితమేల వీరు అర్థభాగము చెల్లింపవలయును? పూర్తిగా రైతు లనుభవించుట న్యాయబద్ధము గాదా! యనునది రైతుల బాధింప మొదలిడెను

తగు నాయకత్వము

ప్రజలలో కలిగిన అలజడి గమనించి చందూభాయిగారు ప్రప్రథమున తాను ప్రత్తిలో బటాయి యివ్వనని గంటాపథముగా రైతులకు విశదపరచిరి. వీరిదృఢనిశ్చయమును గాంచి రైతులందరు ముక్తకంఠముతో ప్రత్తిలో వాటాసగ వలదని తీర్మానించుటచే గ్రామమందంతట “సైకలో భూస్వాములకు భాగము లేదు”ను ధ్వని ప్రతిధ్వనించ మొదలయ్యెను

రైతుల మనోనిశ్చయము సాహుకారులకు, జమీందారులకు, పార్సీలకు, భోగాలకు, పఠేంద్రకు వణికులకు, తత్సంబంధీకులందరికీ పిడుగుగా నుండెను. ఎత్తిన మారోపాయము లన్నియు నిష్ఫలము లయ్యెను గత్యంతరము లేక సాహుకారులు చేతులు ముడుచుకొనిరి

రైతుల స్థైర్యధైర్యములు, మనోనిశ్చయము లు, ఉత్సాహము, కార్యదీక్ష, నిజముగా ప్రశంసార్హముగా నుండెను. చివరవరకీటుల దృఢతతో సాగించుటకు శ్రీ ఎ మార్కండు మొదలగు సోదరులు రైతుల ప్రబోధించిరి

సాహుకారులు దౌర్జన్య పద్ధతు లవలంబించుటకు నిశ్చయించిరి ... సామానులు ... తిరిగి యిచ్చుటకు వీలులేదని ... నిర్ణయించిరి ... తిరిగి యిచ్చుటకు ప్రయత్నించుటకు ... కొనసాగించుట ...

తిరిగిన రైతులు పైరు ఫలితముల విక్రయించి విధవృత్తియైనను మంచిపెరుగు తెచ్చి పెట్టుకొని నిశ్చయించిరి.

తగు నాయకత్వము లభించినందున రైతు లుత్సాహముతో తమ యుద్యమము సాగించుటకు నిశ్చయులైయున్నారు

“భూముల వదలము”

“సాహుకారులు, యజమానులు బలవంతముగా భూములనుండి మనల తరిమివేసిన దేమిచేయవలయును”ను ప్రశ్న భూములవదల మందుటయే శ్రేయస్కరము”ని పరిష్కరింపబడినది శిస్తు చెల్లించుచుండువరకు రైతులను వారు భూమినుండి వెడలగొట్ట వీలులేదు సంస్థానపు ఆజ్ఞల ప్రకారము వత్సరపుశిస్తు పూర్తిగా చెల్లించిన రెండువత్సరములవరకు యజమానులు రైతుల వెడలగొట్ట వీలులేదు. పురాసపై శిస్తు చెల్లింపబడినది. అందువలన యెట్టి అపాయము కలుగ వీలులేదను ధైర్యము రైతులయందు యావిర్భవించినది.

భూస్వాములు, సాహుకారులు గత్యంతరము లేక తిరము లొగ్గుచున్నారనవచ్చును

జమీందారుల వలన బంధింపబడిన బానిసత్వంఖలముల రైతులు స్వయంకృషితో ఛేదనమొనరించిరి ప్రస్తుతశకము వలన వచ్చిన వేల కొలది రూప్యములవలన రైతులు సాహుకారుల యమబాధనుండి సహితము విముక్తులైరి.

“పూర్వపు ఋణములగతియేమి? సాహుకారులు దానికై బాధించిన యేమిచేయవలయును”ను ప్రశ్నలు పరిష్కరింపబడవలసి యున్నవి.

అఖిలభారత రైతుసంఘ కార్యదర్శులగు యింద్రులాల్ యాజ్ఞికు గారు కిసాన్ సంఘము వారి ఋణముల రద్దుతీర్మానమువిశదపరచి ఋణవిమోచనోత్సవము జరుపుటకు ప్రోత్సహించిరి

రైతులందరు రైతు సంఘమువారి తీర్మానమును సాహుకారులకు, ఋణప్రదాతలకు నిర్భయముగా చూపిరి.

మార్చి ౨౭వ తేదిన సుమారు ౩౦౦౦ రైతులు (ముట్టుపట్టు గ్రామములవారు) లాచేటునందు సమావేశమై రైతుల ఋణభార విమోచనమునకు రైతులు ప్రారంభించిన యుద్యమమును ఆ ౩౦ గ్రామములవారు ప్రశంసించుచు ప్రోత్సాహపరచిరి ప్రజలందరి కార్యోత్సాహమును మాండవి, మాంగరోలు తాలూకాలకేగాక రాజవిపలా సంస్థానమునకుసహిత మందజేసిరి,

సంస్థానాధికారులవలన మూగపశువుల మాదిరిగా మార్చబడిన రైతులలో ప్రబోధమేర్పడినది రైతుసంఘము స్థాపించి వేలకొలది రైతులను సభ్యులుగా చేర్చుచున్నారు. ఇంతేగాక గుజరాతి భాషయందు రైతు అభ్యుదయమునకు బలయుపాత్రములు ప్రకటించుచు “కిసాన్” అను పక్షపత్రిక స్థాపించిరి. స్వచ్ఛంద సేవకదళములు నెలకొల్పబడినవి. స్వచ్ఛంద సేవకులందరు రక్తపతాకగీతముల పాడుచు విప్లవము చిరస్థాయిగానుండు గాక యని ప్రజల నుద్బోధించుచున్నారు

అనాదినుండి రైతుల పీడించుచున్న భూస్వాముల, సాహుకారుల అత్యాచారములకు లాచేటు రైతులు ప్రతికూలముగా ధ్వజస్థాపనమొనర్చిరి. దీని నాయకత్వమున అసంఖ్యాకములగు రైతులు అభ్యుదయమొందు సద్యావకాశ మేర్పడుట శుభావహము

—నేషనల్ ఫ్రంట్

ద్రాక్షతోటల పెంచుపద్ధతి

హైదరాబాదు ఏప్రిలు ౨౧

ప్రభుత్వ ప్రకటనశాఖవారీక్రిందివిధమున తెలుపుచున్నారు —

కొమ్మలు కత్తిరించుట, త్రెళ్లు బైటికికనబడ నట్లుంచుట, ఎరువు వేయుట— ఇవి ద్రాక్షతోటలను పెంచుటలో చాల ముఖ్యములైన అంశములు ఈపనులను సరియైనకాలమున సరియైన విధమున చేయుచో సంవత్సరమునకు రెండుపంటలను పండింపవచ్చును ద్రాక్షతోటలకు ఈ పనులను సంవత్సరమునకు రెండుసారులు, అక్టోబరులోను, ఏప్రిలులోను చేయవలెను ఇట్టి హిమాయత్సాగరులో మెయిన్ యక్స్పెరిమెంటల్ ఫారంలో ద్రాక్షతోటలకు చేయబడనున్న వి త్రెళ్లను బైటికి కనిపింపజేయుపని ౧౫౩౬ ఏప్రిలు ౨౧ నుండియే ప్రారంభించబడినది ఎరువువేయుటయు, కొమ్మలు నరుకుటయు ౧౫౩౬ ఏప్రిలు ౨౫ వ తేదినాడు చేయబడును ద్రాక్షతోటలు వేయుట యందు శ్రద్ధగలవారలు ఆ తేదులలో సాయంకాలము ౪ గంటలవేళవచ్చి ఈపనులెట్లు చేయుచుండునో చూడవచ్చును ఇతరవివరములను "ప్రభుత్వ ప్రకటనల బ్యూరో, వ్యవసాయశాఖాధ్యక్షుని కార్యాలయము హైదరాబాదు (దక్కన్)" గారి నుండి తెలిసికొనవచ్చును

నిజాంరాష్ట్రములో చలవరాతి పరిశ్రమ

ప్రభుత్వమువారు చేయుచున్న ప్రోత్సాహము

హైదరాబాదు ఏప్రిలు ౨౩

ప్రభుత్వ ప్రకటనశాఖనుండి ప్రభుత్వము వారు మనరాష్ట్రమందు చలవరాతి పరిశ్రమను ప్రోత్సహించుటకై చేసినసహాయమును తెల్పి ప్రస్తుతము ఆపరిశ్రమయొక్క స్థితిని తెల్పు ఒక ప్రకటన వెలువడినది

"చలవరాతిపని మొదట జక్తాపల్లిలో ప్రారంభించబడెను కాని అక్కడి గనులు సంతృప్తికరముగ లేనందువలన, ఆపనులక్కడినుండి మాండిటాగుకు ఎత్తిరి మాండిటాగులో పరిశీలనచేయగా అక్కడ మంచిగను న్నట్లు తేలెను అక్కడ రెండు చలువరాతి పొరలున్నవి. మొదటిపొరలో తెల్లని యు రెడవదానిలో ఇటలీదేశపు బార్డిగ్లియో రాయి వలె నల్లనిదియు ధూసరవర్ణముగ ఉదియు నగు రకమున్నది ఇక్కడ రాళ్లు లోతున దొరుకు అక్కడ దొరుకు రాయికూడ అంతటను ఒక్కటేవిధమగు నిర్మాణముగలిగి యుండును రెండురకములుకూడ మొరటువేయనవు వాటిని సులువుగా బాగుచేసి పైభాగము నున్నగానుండునట్లు పాలిషుచేయవచ్చును ఎల్లంపు చలవరాయిని అనేకవిధముల పరీక్షించగా అదియు చాలవరకు సంతృప్తికరముగానే కనపడెను

"మాండిటాగులో అయిదుగుంటలు త్రవ్వబడి, రాళ్లుతీయుపని ముగ్గురు ఇటలీదేశపు ప్రవీణులసహాయతో జరిపించబడెను మొదట రాళ్లు బైటికి కనబడినతర్వాత, ఇద్దరు ఇటాలీయ ప్రవీణులు వెనుకకు పంపివేయబడిరి ఇపుడు ఒక్క మైనింగు ఇంజనీరుమాత్రమే ఆపనులను చూచుకొనుచున్నాడు ఈగుంటలలోనుంచి పెద్దపెద్దరాళ్లు తీయబడుచున్నవి ౯ అడుగుల పొడవు ౫ అడుగుల వెడల్పుగల రాళ్లు విక్రయమునకు పంపబడుచున్నవి మాండుటాగు గుంటలలో "దక్కన్ చలువరాయి" తెల్లరంగులోను, నల్లచారలుగల తెల్లరంగులోను కేవలము నలుపుకలిసిన ధూసరవర్ణములోను నలుపుకలిసిన ధూసరవర్ణముగలిగి చారలతోను పసుపుపచ్చరంగులోను, చాకులెట్ రంగులోను ఇతర రమ్యములైన రంగులలోను లభించును ఈరకములలో ప్రకృతిసిద్ధమైన చాలు డుట విశేషము. గురకపు చలవరాతితో చేయు అలంకారములు నిజముగా చాలబాగుండును

" చలవరాతి వాడుక ఈరాష్ట్రములోనే హెచ్చుచున్నది చేలపై పరచుటకు వాడు చలవరాయిఖరీదు పెరాకోరల్ ము ఖరీదుతో సరిసమానముగ నున్నది చలువరాతి వ్యాపారము ఎక్కువగాజరుగు పట్టణములలో బొంబాయి గొప్పది అక్కడ విదేశము అనుండి తెప్పించబడు చలవరాయి అధికముగా ఖర్చగుచుండును దక్కన్ చలవరాయి చూచుటకు రమ్యమైనరంగులు చారలున్న కలిగి యుండుటచే, కొద్దికాలములోనే బొంబాయిలో దీనిఅమ్మకము ఎక్కువైనది చలవరాతి నమ్మ ముఖ్యముగానక ఏసీలలో నోకటియగు 'భారత్ మైన్స్ కంపెనీ' వారికి బొంబాయి సింధులలో దక్కన్ చలవరాతి నమ్ముటకు సోల్ ఏజన్సీ నిచ్చినారు బొంబాయిలో దీని అమ్మకము చాల ఉత్సాహకరముగ నున్నది పాలిషుచేసిన చలవరాతికై ఎక్కువఆర్డరు వచ్చుటవలనగాక పాలిషుచేయబడని రాయి అనేకవ్యాగన్లు బొంబాయికిని ఇతరస్థలములకు పంపబడుచున్నది ప్రతిసంవత్సరము భారతదేశములోనికి ౭ లక్షల రూపాయల చలవరాయి తెప్పించబడుచున్నది హైదరాబాదులో రూ ౫౦౦౦౦ ల విలువగల చలవరాయి ఖర్చగుచున్నది దీనినిబట్టి చూచినచో, ఈ పరిశ్రమలోను భారతదేశమునకును దక్కన్ చలవరాతి ఉపయోగమునకు ఎంతో అవకాశము గలదని తెలియుచున్నది.

ఆంధ్రభోజుని మరణమునకు —

ఆంధ్ర యువతీమణుల

సంతాపము.

హైదరాబాదు, ఏప్రిల్ ౨౬

24-4-38 ఆదివారమునాడు శ్రీ కాశీనాథుని [ఆంధ్ర యువతీ మండలి, ఆంధ్ర మహిళా సభ స్థాయీసంఘ] నాగేశ్వరరావు గారి మరణమునకు తమ సంతాపమును తెలుపుటకు మలకపేటలో [గోలకొండ విలేఖరి] శ్రీ సీతా కుమారిగారి అధ్యక్షత క్రింద స్త్రీల సభ జరిగెను ఆంధ్ర యువతీ మండలి అధ్యక్షురాలును, స్థాయిసంఘ ఉపాధ్యక్షురాలును అగు శ్రీ బూర్గుల అనంతలక్ష్మీదేవిగారు అధ్యక్షత వహించిరి సీతా కుమారిగారు ఇ సరస్వతీ దేవిగారు ఆంధ్ర యువతీ మండలి పక్షమున, కంటే వెంకట రమణమ్మగారు స్థాయిసంఘ పక్షమునను సంతాపమును వెల్లడించిరి అధ్యక్షురాలు లేచి ఈ క్రింది సంతాప తీర్మానమును జదువగా శ్రీలందరును లేచి ఆమోదించిరి.

"శ్రీ దేశోద్ధారక-విశ్వదాత-కళా ప్రపూర్ణ-ఆజాత శత్రు-మాతృదేశోద్ధారక, ఆంధ్రభోజ, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి మరణమునకు ఆంధ్ర యువతీ మండలి-స్థాయి సంఘముల పక్షమున సంతాపమును వెల్లడించుచూ, వారు అనేక స్త్రీసంఘములకొనర్చిన సహాయమును దలంచి వారి ఆత్మ శాంతికి ప్రార్థించుచున్నారు

గుండా వీరమతిగారు ప్రజామిత్రలోని సంతాప గీతాన్ని పాడిన పిదప సభ చాలింపబడెను

"దేశీయపరిశ్రమలను, ముఖ్య ఉద్యమములను ప్రోత్సహించవలెనను విధానము ననుసరించి, మన నిజాంప్రభుత్వమువారు "దక్కన్ మార్బిల్ అండ్ మైనింగ్ కంపెనీ" (దక్కన్ చలువరాతికంపెనీ) వారికి పాలీ రూ ౨౫౦౦౦ లు తాకట్టు ఋణపత్రము (డిబెంచర్లు) ౨౧౪ వాటాలను కొని వారు చలవరాతిపరిశ్రమను ఇంకను వృద్ధిచేయుటకై ప్రభుత్వము వారు ఆకంపెనీవారికి పాలీ రూ ౫౦౦౦౦ లు అప్పిచ్చినారు

The only Leading National Bi-weekly of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | Hyderabad-Dn. | Monday 2 May 1938 | Number 100

సికారు వివాదము శాంతముగా పరిష్కారమగుట

గవర్నరు జనరలు ఏజంటు మధ్యవర్తిత్వము ఫలించుట

జనులహర్షాలు ముగియుట

సికారు. ఏప్రిలు 30

సికారులో రెండు వారములనుండి విషమించి యున్న పరిస్థితి సర్దుబాటు చేయబడినది. రాజపుటానాకు గవర్నరుజనరలుగారి ఏజంటును, అజ్మీరులో రెసిడెంటును, అగు లోథియన్ గారి మధ్యవర్తిత్వము చే విషమస్థితికి కారణమగు వివాదము పరిష్కరించబడినది. కుదిరిన సమాధానములోని అంశములు తెలియుచుండుటలేదు సికారు పట్టణములో కొందరి పెద్దలు ప్రజలకు ఈసమాధానము తెలియచేయుటకై పిలిపించబడినారు

జయపూరు రెసిడెంటుఅగు లోథియన్ గారు రావురాజాగారితో కలిసి సికారు పట్టణమునకు పోయిరి. వారురాగానే పట్టణ ద్వారములు తెరవబడెను, పహెర్దాలు వదలివేయబడెను. చక్రవర్తి ప్రతినిధులును, రావురాజాగారును పోవుచుండిన కారును వేలకొలదిమంది ప్రజలు అనుసరించిరి సికారు స్టేషనునుండి పోవురోడ్డు "రావురాజాకి జెయ్" అను ధ్వనులతో ప్రతిధ్వనించుచుండెను.

తర్వాత సికారుప్రజల ప్రతినిధులలో నొకరగు స్టేషనువద్ద చేరియుండిన వేలకొలది మంది ప్రజలకు గవర్నరు జనరలుగారి ఏజంటు రావురాజాగారితో కలిసి అపట్టణమునకువచ్చి రావురాజాగారిని తర్వాత అజ్మీరుకు తీసికొనిపోవుదురనియు, జయపూరుకు తీసికొనిపోయిరనియు చెప్పెను. రావురాజాగారు గవర్నరుజనరలు ఏజంటుయొక్క బలాత్కారము చే గాక తనస్వేచ్ఛపై అజ్మీరుకు తీసుకుపోవుచున్నట్లు గూడ అతడుచెప్పెను ఇది విని జనులు "గవర్నర్ జనరల్ ఏజంట్ కీ జెయ్" "రావురాజాకీ జెయ్" అను కేకలువేసిరి

నూతన పరిష్కారము

నెహరూ నాయకత్వము

..., ఏప్రిల్ (టపా)

ఇదివరకే కొంతకాలమునుండి పండిత జవాహర్లాలు నెహరూగారు కాంగ్రెసు పతాకమును, రక్తవర్ణ పతాకమునకు ఏర్పడిన విభేదముల నంతమొందించుటకు ప్రయత్నించు చుండిరి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు యీవిషయమున కాంగ్రెసువారల, రైతుల పోషకుల సిద్ధాంతములు ప్రాతముగానే సిద్ధపరచిరి కియాకుకర్తము, వారొకే పతాకమును కేకీభవించి రైతుసంఘమువారు కాంగ్రెసుకు వ్యతిరేకముగా నుండు పతాకమును ప్రోత్సహించరాదని నిర్ణయించిరి జనసామాన్యమునందు రైతుసంఘము ప్రతినిధి రావలదని అంగీకరింప వీలది లేదన్న యీ యుద్యమము కాంగ్రెసును ప్రతికూలముగా పరిణమించవచ్చును రైతుల యోగక్షేమ మరియుచుండుటకు ప్రతిజిల్లాలో రైతుసంఘములు —కిసాన్ సభ— స్థాపన పబడినయెడల అయా ప్రాంతపు రైతు నాయకుడగు స్వామి సహజానందుగారి అభిప్రాయాలు రైతుసంఘము తో యెట్టి సంబంధముకలిగి లేదని విశదపరచిరి పండిత జవహర్లాలు నెహరూగారి విషయము త్వరలో నొక ప్రకటన గావించుచుయు. పి. కాంగ్రెసు కమిటివారి పరిష్కారము ననుసరించి నాయకత్వము వహించగలరు.

సేట్ జమ్నాలాల్ బజాజుగారు జయపూరు కేగుట

బొంబాయి ఏప్రిలు 30

జయపూరు సంస్థాన పౌరుడగు సేట్ జమ్నాలాల్ బజాజ్ నేటిరాత్రి సికారుకు బయలుదేరి పోయిరి

రాయలసీమ ఆర్థికాభివృద్ధి ప్రయత్నములకు ప్రాముఖ్య మీయవలెను

కర్ణాటక సోదరుల అనుమానములను శాంతింపజేయుట

2 వ ఆంధ్ర రాష్ట్రీయ మహాసభలో అధ్యక్షుని ప్రబోధము

నాగేశ్వరనగరము: ఏప్రిలు 30

"చాలా రోజులనుండి ఆంధ్రరాష్ట్రాందోళన జరుగుచున్నది కొందరిమాటలవలన మరికొందరి హావభావములవలన చాలా అపోహలు బయలుదేరినవి కాంగ్రెసువారి ఎవ్వరును భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు ప్రాతికూల్యము చెప్పజాలరు" అని నిన్న ఇచట సమావేశమైన ఆంధ్రరాష్ట్రీయ సభకు ప్రారంభోత్సవము జరుపుచు మదరాసు జెయిళ్లశాఖ మంత్రి రామనిమినాథ్‌గారు నుడివిరి.

వారింకను ఈవిషయమున నిట్లు చెప్పిరి "మన అందరియొక్క సామాన్యశత్రువు పెనుబొక్క మటలో మాత్రము ఎల్లరము ఏకీభవించవలెను రాజకీయములగు హేతువులనుబట్టి రాష్ట్ర నిర్మాణము వెనుకబడవలయునని అప్పుడప్పుడు కొందరు వ్యక్తులు పలికియుండిరి కాని ఎవరిభాషలో వారు పరిపాలనము సాగించుకొను వీలగునట్టి భాషాప్రయుక్త రాష్ట్రములు ఏర్పడుట ప్రజలకు లాభదాయకమగుట ఎవ్వరును కాదనజాలరు"

కేరళ రాష్ట్ర నిర్మాణము కావలెననియు అందుచే కేరళీయుల ప్రత్యేక సాంప్రదాయముల కును, ఆచారవ్యవహారము కును తగిన పోషణ యుండవలెనని కేరళీయులును కోరుచున్నారను. అసెంబ్లీ శాసనసభలో ఆమోదించబడిన భాషాప్రయుక్త రాష్ట్ర విభజన తీర్మానము కాంగ్రెసు మంత్రివర్గమువారిచే త్వరలో అమలు జరుపబడగలదని అభయమిచ్చిరి.

ఈసారి ఆంధ్రరాష్ట్రీయ మహాసభ తుంగభద్రానదీతీరమున కీ॥శే॥ నాగేశ్వరరావుపంతులు గారి స్మారకముగా నాగేశ్వరపురమని పేరు పెట్టబడిన వెలుగుతడికెల నగరములో సమావేశమయ్యెను ఈనగరములో ప్రతివస్తువు కూడ గ్రామజీవితమును స్ఫురింపజేయుచుండుట విశేషము ఈనగర నిర్మాణమునకు సంబంధించిన ఒక విశేషమేమన, దానిని నిర్మించుచున్న పేదర ఫకీరప్పఅను ఒకపేద మేరవాడు. ఉదయము చేతికఱ్ఱరకువచ్చిన ఏకైక పుత్రుడు గతించెను, అసామాన్యకాలమే అభ్యాసపంమాన్యతను అగు తారానాథ్ పండితుని సమక్షమునకు వచ్చి "చచ్చిన నాకొడుకు తిరిగి కలడా? ఈ సభామందిరాన్ని నాస్వహస్తములతోనే పూర్తి చేతుని దు"అని తనమనుష్యులను పిలిచి, సభామందిరమును సాంగకృతముగా పూర్తిచేసెను మంత్రిరామునిమినాథ్‌గారు ఆధీనుని త్యాగ ప్రారంభోపన్యాసమందు ప్రశంసించుచు, ఇట్టి ధీరులు పలువురు గ్రామములలో కలరని వారిని కనుగొని యుండునట్లేగల తారానాథు లుండవలెననియు చెప్పిరి

ఆహ్వాన సంఘాధ్యక్షులవారు గ్రామముల లో విద్యార్థులు నివాసమేర్పరచుకొని వారలతో కలసిమెలసి తిరుగుచు ప్రబోధము గావించవలెననికోరిరి ఆహ్వానసంఘమందు తన్నడుతే హెచ్చుగానున్నట్లు చెప్పిరి

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులగు కల్లూరి సుబ్బారావుగారు ఉపన్యసించుచు గ్రామజనులు ఎక్కువపన్నులు భరించకయే స్వయంసహాయముతో సౌకర్యములను చేకూర్చుకొనునట్లు చేయుటకై గ్రామసేవాసంఘములు ఏర్పడవలెననిరి ప్రస్తుతము భారత రాజ్యాంగ శాసనమును ప్రస్తావించి సమాఖ్య ఫెడరేషను ... ప్రజా ... బ్రిటిషు ... దానికి భంగముకలుగనట్టి మార్పులు చేయుడిననే గాని ఫెడరేషన్ కాంగ్రెసువారికి సమ్మతము కాజాలదని ఖండించిరి

ఆంధ్రరాష్ట్ర విభజనముకై ఆంధ్రులచే చేయబడుచున్న ఆందోళన చరిత్రను అధ్యక్షులవారు సంక్షిప్తముగా సింహావలోకనముచేసి ... (రాజగోపాలాచారిగారి) హయామునందే ఈవిభజన జరిగినచో, వారి దూరదృష్టికిని విశాలాశయములకును తార్కాణముగ నుండగలదనిరి

తర్వాత తుంగభద్రాతీరమున ఆంధ్రరాష్ట్రీయసభ జరుపుటలో కర్ణాటకుల కుదయించిన అనుమానములను తొలగించుటకై ఇట్లు చెప్పిరి

"తుంగభద్రలో యీమహాసభ జరగడము కొందరు కర్ణాటకసోదరులకు కష్టముగా నుండినట్లు వినుచున్నాము. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రములు రెండును విభజించవలెనని నేడు జరుగు ఆందోళన ఆంధ్రులు తమకు ప్రత్యేకరాష్ట్రము నకోరుచు కర్ణాటకులకు అట్టిరాష్ట్రము క్కరలేదని ఎక్కడను చెప్పలేదు కర్ణాటకభాగముకు ... [illegible] ... సోదరులకు కొంతసందేహము ... ఎవరుకొని ... [illegible] ... క్రమముగా ఆలోచించి విభజన ... ఇది ... [illegible] ... రాజకీయము

టము పెద్దవి కాదు జాతి, భాష, ఆచారవ్యవహారములలో ఒకప్పుడొకటిగానుండి భాషవిషయములో సహజకారణములవలన ఇపుడు వేరుపడ సంకల్పించిన ఆంధ్ర కర్ణాటక సోదరులమైన మనము సోదరభావముతోనే పరస్పర మాశీర్వదించుకొని భావి అభివృద్ధికై విడిపోయెదము."

రాయలసీమలో కలిసిన విభేదముల తొలగించుకొనుటకై గావించుకొనబడిన శ్రీబాగు ఒడంబడిక స్థిరము కాకపోవచ్చునను అనుమానము తొలగుటకై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు ఆఒడంబడికపై ముద్రవేసి రాజకీయబలము నొసగినారని అధ్యక్షులవారు చెప్పి ఇట్లు విన్నవించిరి

"మదరాసు ప్రభుత్వమువారు ఈ సమాఖ్యదయమునకు బలమును నీటిపారుదల సౌకర్యములు గ్రామపరిశ్రమలు మున్నగునవి ఏర్పాటుచేసి క్షామమును పోద్రోలుటను బలము సులహోలనిమ్పుటకై ఒక ఉపసంఘమును వెంటనే నియమించవలెనని కోరుచున్నాను ఆంధ్రరాష్ట్రము వచ్చునంతవరకు ఇవి నిలిచియుండ పనిలేదు రాయలసీమాభ్యుదయమే ముఖ్యకర్తవ్యమని, ప్రధానధర్మమని దానికి మదరాసు శాసనసభాసభ్యులెల్లరు ఈనాటినుండి పనిచేయవలెనని శ్రీబాగు ఒడంబడికలోని మూలసిద్ధాంతము."

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు ప్రభుత్వసహాయము చాలినంత లేదందురును, రాయలసీమను ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేర్చుటకు ప్రభుత్వమువారు శ్రద్ధవహించకుందురును అసంతృప్తి వెల్లడించి, సీకాలకొల్లుఅవిషయమై హోర్వెల్ న్యాయాధిపుని నివేదికయు, ప్రభుత్వ నిర్ణయమును అసంతృప్తికరముగ నున్నవని ముగించిరి

మాన్సా సత్యాగ్రహము

అహమదాబాదు, మే 1

మాన్సా సంస్థానపు రైతు సత్యాగ్రహసంఘపు ప్రథమనియంతలగు శ్రీ బి భగవాన్‌దాసు, కార్యదర్శులగు శ్రీ యం. కాళిదాసుగారలు అరెస్టుచేయబడి విచారణానంతరము చేరి 1౦ మాసముల కఠినశిక్ష, 5౦ రూప్యముల జుర్మానా విధించబడినది అసందర్భమున అరెస్టు చేయబడిన మరి 2రికి ... రూపాయిల జుర్మానా విధింపబడినది.

ఎన్నికలలో కాంగ్రెసు విజయము

జబల్పూరు, ఏప్రిల్ 30

లోకల్ బోర్డు ఎన్నికలలో మొత్తము 22 స్థానములలో కాంగ్రెసు అభ్యర్థులు 21 స్థానములందు జయముగాంచిరి. హోషంగాబాదు 17లో 17, ఫాయినాలో మొత్తము 13. జబల్పూరమునందు 17లో 17 స్థానములు ఆక్రమించుకొనిరి

కడపటి వార్తలు

జయంతి యుత్సవ మాపివేయబడుట

(కార్యదర్శి)

కొడంగల్, మే 1

సనాతన ధార్మిక సంఘపక్షమున వైశాఖశు. 1 మొదలు పంచమి వరకు జరుపనిశ్చయించిన శ్రీశంకర జయంత్యుత్సవము, ప్రభుత్వాంగీకారము దొరకనందున నిలిచిపోయినది. స్థానిక తహసీలుదారు గారు మతోత్సవ నియమావళి ననుసరించి యిద్ది క్రొత్త యుత్సవమనియు ఇట్టియుత్సవ మీగ్రామమున జరుగుటకిది మొదటి పర్యాయమనియు, ప్రస్తుత పరిస్థితుల ననుసరించి స్థానిక పోలీసువారి కాక్షేపణ గలదనియు, అందువలన ప్రస్తుత మీయుత్సవము జరుపుట కాజ్ఞ యివ్వగూడదని జిల్లాతాలుక్దారు గారికి రిపోర్టు చేసిరి. దీనివలన స్థానిక సోదరులలో, పరిసర గ్రామములలో సంచలన మేర్పడినది